

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 23 సెప్టెంబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 221





6

ఎన్టీఆర్‌ను ప్రజల గుండెల్లో నుంచి చెరపలేరు!
వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించి నీతులు చెబుతారా?

- జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్



8

వైసిపి మంత్రులకు సిగ్గనేది ఉందా?
ఎప్పటికైనా బిసిల పార్టీ తెలుగుదేశమే

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనూరాధ



9

సజ్జల ఇచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు...
దమ్మంటే బహిరంగచర్చకు రండి!

- మాజీ విప్ కూన రవికుమార్



7

వెన్నుపోట్లకు కేరాఫ్ మీరే కదా సజ్జలా?
వైసిపి కబ్జాచేసి కొట్టుకొచ్చిన పార్టీ కాదా?

- మాజీ మంత్రి పీతల సుజాత



## మనిషే అయితే జగన్‌లో మార్పు రావాలి!



- ఇంత అబద్దాలకోరు సిఎంను చరిత్రలో చూడలేదు!
- ముఖ్యమంత్రిగా కాదు... రాజకీయాలకే ఆయన అనర్హుడు
- హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు అనైతికం
- పేరుమార్పు బిల్లును ఆమోదించవద్దని గవర్నర్‌కు వినతి

4

కాగ్ నివేదికతో జగన్‌రెడ్డి జమానా...

## బండారం బట్టబయలు

- ఏకపక్ష సభానిర్వహణ ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం
- అసెంబ్లీకి అబద్ధాలు చెప్పినందుకు ప్రివిలేజ్ నోటీసులివ్వాలి
- ట్రెజరీ నియమావళిని ఉల్లంఘించి రూ.26వేల కోట్ల చెల్లింపు
- రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు



5



8

ప్రజాగ్రహ జ్వాలల్లో మీ ప్రభుత్వం

## తగలపడిపోవటం ఖాయం!

"ఆరోగ్య విశ్వవిద్యాలయానికి మహనీయుడు ఎన్టీఆర్ పేరు తొలగించి తన తండ్రి వైఎస్సార్ పేరు పెట్టుకోవడం దుర్మార్గం. ఈ ప్రతిపాదనను వెంటనే విరమించాలి. లేదంటే మీ ప్రభుత్వం ప్రజాగ్రహ జ్వాలల్లో తగలబడిపోవడం ఖాయం."

- పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

# మహాపురుషుడి మైలురాళ్లు



## వైద్య సౌకర్యాలు

గ్రామీణ ప్రజల వైద్య సౌకర్యాలు
మెరుగు పరచడం కోసం
30, 50 మరియు
100 పడకల ఆసుపత్రులకు
రూపకల్పన చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




## ఆర్థిక ఆంక్షలను దాటి...

పోక్రాన్ అణు పరీక్షల వలన
1998లో మన దేశంపై ఆర్థిక
ఆంక్షలు ఉన్నప్పటికీ
ప్రపంచ బ్యాంకు నుండి
రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్





# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 07-11-2017
స్థలం : కడప జిల్లా, వేంపల్లె
హామీ : ఎస్సీ కాలనీలకు ఉచిత విద్యుత్

97

95% హామీల అమలు అంటే ఇదేనా?



- అందుబాటులో వైద్యులను ఉంచుతాం పింఛన్
- రూ.2 వేలకు పెంచుతాం
- ఎస్సీ కాలనీలకు ఉచితంగా విద్యుత్
- అధికారంలోకి రాగానే కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన
- వేంపల్లి రచ్చబండలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ కాలనీలకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీ అమలు చేయకుండా ఉన్న వారికి కూడా కోతలు

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# మనిషే అయితే జగన్‌లో మార్పు రావాలి!

- ఇంత అబద్దాలకోరు సిఎంను చరిత్రలో చూడలేదు!
- ముఖ్యమంత్రిగా కాదు... రాజకీయాలకే ఆయన అనర్హుడు
- హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు అనైతికం
- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు
- పేరుమార్పు బిల్లును ఆమోదించవద్దని గవర్నర్ కు వినతి



**విజయవాడ:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక చీకటి చట్టం తెచ్చిందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ ఆర్ పేరు పెట్టడంపై చంద్రబాబునాయుడు పార్టీ నేతలతో కలిసి గురువారం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కు ఫిర్యాదుచేశారు. అసంబద్ధం,అనైతికమైన ఆ బిల్లును తిరస్కరించాలని గవర్నర్‌ను కోరారు. అనంతరం రాజ్‌భవన్ వద్ద చంద్రబాబునాయుడు మీడియాతో మాట్లాడుతూ...ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీకి వైఎస్ఆర్ పేరు పెట్టాలని అత్యవసరంగా, హడావుడిగా చట్టాన్ని తెచ్చారు.రాష్ట్రచరిత్రలో తనకంటూ ప్రత్యేకముద్ర ఉన్న వ్యక్తి ఎన్టీఆర్. అన్ని మెడికల్ కళాశాలలను ఒక యూనివర్సిటీ కిందకు తెస్తూ 1986లో హెల్త్ వర్సిటీ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మరణానంతరం 1998లో మేము ఎన్టీఆర్‌పేరు వర్సిటీకి పెట్టాం. వైద్య రంగంలో పెను మార్పులకు కారణమైన ఎన్టీఆర్ పేరు యూనివర్సిటీకి పెట్టాం.డాక్టర్ కాకర్ల సుబ్బారావువంటి వారికి అమెరికా నుంచి తీసుకువచ్చి నిమ్స్‌ను అభివృద్ధిచేసిన చరిత్ర ఎన్టీఆర్ ది.24 ఏళ్లలో వేల మంది ఈ యూనివర్సిటీ అనుబంధ వైద్యకళాశాలల ద్వారా వైద్య విద్య అభ్యసించారు. నేను సిఎంగా ఉన్నప్పుడు తక్కు వ మెడికల్ కాలేజ్‌లు ఉన్నాయి.వాటిని పెంచాలనికేంద్రంతో సమన్వయం చేసుకున్నాం.రాష్ట్రంలో 32మెడికల్ కాలేజీలు ఉంటే 18టీడీపీ హయాంలోనే వచ్చాయి.13 ప్రైవేటు, 5 ప్రభుత్వ కాలేజీలు మా హయాంలో వచ్చాయి.

## ఎయిమ్స్‌ను అభివృద్ధి చేసిందెవరు?

అసెంబ్లీలో ఇన్ని అసత్యాలు చెప్పిన సీఎంను నేను ఇంతవరకూ చూడలేదు. 8వ సారి నేను అసెంబ్లీలో ఉన్నాను. చట్టసభలో అబద్దాల కోరుగా సీఎం వ్యవహరించారు. మంత్రి అయినా ఎవరైనా సభకు ప్రిపేర్ అయ్యి... బాధ్యతగా చెపుతారు. రాజ్యాంగపై ప్రమాణం చేసి చట్ట సభలో కూర్చుంటాం. అలాంటి చట్ట సభలో కూర్చున్న సిఎం అబద్దాలు చెప్పారు. నేను కాలేజీలు పెట్టానో, లేదో చిన్నపిల్లలను అడిగినా చెపుతారు. జగన్ పాలనలో మూడున్నరేళ్లకు మూడు కాలేజీలకు మాత్రమే అనుమతులు ఇచ్చారు. వాటికి సంబంధించి కనీసం గోడలు కూడా పూర్తి చెయ్యలేదు. తాను రాష్ట్రానికి ఎయిమ్స్ తీసుకువస్తే కనీసం నీటి సరఫరా చెయ్యలేదు. ఎయిమ్స్‌కు 190 ఎకరాల భూమి ఇచ్చాం...అన్ని పనులు చేశాం. కానీ ఈ ప్రభుత్వం దానిపైనా అసత్యాలు చెబుతోంది. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తీసెయ్యాలి అనే ఆలోచన, మనసు ఎలా వచ్చింది? పేరుమార్పుపై సిఎం ఎవరితో మాట్లాడారో... ఏ ఆత్మతో మాట్లాడారో తెలీదు. ఎన్టీఆర్ కు వైఎస్సార్ తో పోలిక ఏంటి? ఏ అంశంలో ఎన్టీఆర్ తో రాజశేఖర్‌రెడ్డిని పోలుస్తారు. ఎన్టీఆర్ కంటే వైఎస్సార్ గొప్ప అని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలి. ఎన్టీఆర్ శతజయంతి సమయంలో వర్సిటీకి పేరు తీసేస్తారా? కొత్త మెడికల్ కాలేజీలు కట్టి మీ పేరు పెట్టుకోండి. మెడికల్ కౌన్సిల్ మీకు అనుమతి ఇచ్చిందా? వర్సిటీకి గవర్నర్ ఛాన్సలర్‌గా ఉన్నారు... గవర్నర్‌ను అడిగారా? ఇది గవర్నర్‌కు అవమానం కాదా అని ప్రశ్నించారు. పేర్లు ఉన్నపళం గా మార్చడం అనేది పిచ్చివాళ్ల పని. మళ్ళీ ఎన్టీఆర్ పేరు పెట్టే వరకు పోరాటం కొనసాగిస్తాం.

## ఎవరి హయాంలో ఏమొచ్చాయో సమాచారం తెప్పించుకోండి!

చట్టసభల్లో అబద్దాలు చెప్పే ఇలాంటి వాళ్ళు సీఎంగా కాదు....రాజకీయాల్లో ఉండడానికి అర్హత లేదు. రాష్ట్రంలో 32 మెడికల్ కాలేజ్‌లు ఉన్నాయి. ఎవరి హయాంలో ఎన్ని వచ్చాయో సమాచారం తెప్పించుకోవాలి. ఎవరి హయాంలో ఏమీ వచ్చాయి అనేది వైసీపీ నేతలు కూడా చూడాలి. తప్పును తప్పు అని చెప్పక పోతే మంత్రులు, ఎమ్మెల్యేలు ఎలా అవుతారు. టిడిపి హాయంలో వైద్య శాఖలో అనేక కార్యక్రమాలు చేపట్టాం. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ నుంచి మహా ప్రస్థానం వాహనం వరకు తెచ్చాం. ఇప్పుడు కుప్పం ఆసుపత్రిలో కనీసం అన్నం పెట్టడం లేదు. మెడ్ టెక్ పార్క్ లాంటి దాన్ని భ్రష్టుపట్టించారు. రాజకీయాల్లో వ్యక్తిగతంగా ఏమీ ఉండదు. కొన్ని సాంప్రదాయాలు ఉంటాయి. రాజకీయంగా విభేదించి మర్రి చెన్నారెడ్డితో హెూరాహెూరీగా పోరాడాను. కానీ నేను సిఎం అయిన తరువాత ఆయన పేరుతో ఒక మెమోరియల్ కట్టించాను. కోట్ల విజయభాస్కర్ రెడ్డి చనిపోతే ఆయన పేరుతో ఒక స్టేడియం కట్టించాను.జగలం వెంగళరావు పేరుతో పార్క్, కాసు బ్రహ్మానంద రెడ్డిపేరుతో పార్క్ అభివృద్ది చేశాం, కృష్ణ కాంత్ పేరుతో పార్క్ పెట్టాం.

## షర్మిలకు ఏమని సమాధానం చెబుతావ్?

ఎన్టీఆర్ పేరు మార్చడం సరికాదని స్వయం గా నీ చెల్లెలు చెప్పింది. రక్తం పంచుకుని పుట్టిన నీ చెల్లెలు మీ తండ్రి పేరు పెడితే ఇది సబబు కాదు అని చెప్పింది. నువ్వు మనిషివైతే మారాలి. అసవరం అయితే కొత్త కాలేజీలు కట్టి, యూనివర్సిటీలు తెచ్చి పేరు పెట్టుకో. దీని వల్ల ఇమేజ్ పెరగదు. బిల్లును రిజక్ట్ చెయ్యమని గవర్నర్ ను కోరాం. అనైతికం, చట్ట వ్యతిరేకం అని గవర్నర్ కు తెలిపాం. 9 కోట్ల మంది తెలుగు వారిని అవమానం చేసినట్లు. బిల్లు తెచ్చిన విషయం తనకు తెలియదని గవర్నర్ తెలిపారు. చాన్స్ లర్ గా ఉన్న గవర్నర్ కు కూడా తెలియకుండా బిల్లు తెచ్చారు. కేంద్ర స్థాయిలో పోరాడుతాం....లీగల్ గా కూడా ఫైట్ చేస్తాం. ఒక్క సారిగా పేరు మార్పుతో బ్రాండ్, క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. జగన్ యూనివర్సిటీ నిధులు కూడా దోచేశారు....కనీసం స్నాతకోత్సవం జరుపు కోవడానికి కూడా నిధులు లేకుండా చేశారు. జగన్ చేసింది నీచాతినీచం, ఘోరమైన తప్పని చంద్రబాబు మండిపడ్డారు.

## రాష్ట్రంలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం!

అంతకుముందు పార్టీ నేతలతో కలిసి టిడిపి అధినేత గవర్నర్‌తో 30 నిముషాల పాటు భేటీ అయ్యారు. రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ కు ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుపై వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్ర శాసన సభలో బిల్లు ప్రవేశ పెట్టిన విధానం పై గవర్నర్ కు వివరించారు. హడావుడిగా, రాత్రికి రాత్రి క్యాబినెట్ ఆమోదం పొంది బిల్లు పెట్టారని తెలిపారు. అభ్యంతరం తెలిపిన తమ సభ్యులను సస్పెండ్ చేసిన విషయాన్ని కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. వర్సిటీలకు చాన్స్ లర్ గా ఉండే గవర్నర్ కు కూడా సమాచారం లేకుండా బిల్లు తెచ్చిన విధానాన్ని వివరించారు. సభలో వైసిపి సభ్యులు వాడుతున్న భాషపైనా చంద్రబాబు గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహా...వివిధ అంశాలపై గవర్నర్‌కు చంద్రబాబు వివరాలు తెలిపారు. ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలు, ప్రజలపై కేసులు పెడుతున్న విధానాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం నడుస్తోందని, ఇలాంటి పరిస్థితులలో రాజ్యాంగ పరమైన పోస్టులో ఉన్న గవర్నర్ కలుగజేసుకోవాలని కోరారు. ఇప్పటికే అనేక సందర్భాల్లో, అనేక అంశాలపై తాము ఫిర్యాదులు చేసిన విషయాన్ని కూడా చంద్రబాబు గుర్తు చేశారు. అయితే బిల్లు తెచ్చిన విషయం కూడా తనకు తెలియదని గవర్నర్ టిడిపి నేతలతో చెప్పిన గవర్నర్... ఫిర్యాదులోని అంశాలను పరిశీలిస్తానని చెప్పారు.

# కాగ్ నివేదికతో జగన్‌రెడ్డి జమానా... బండారం బట్టబయలు

## ఏకపక్ష సభానిర్వహణ ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం ● అసెంబ్లీకి అబద్ధాలు చెప్పినందుకు ప్రివిలేజ్ నోటీసులివ్వాలి

## ట్రెజరీ నియమావళిని ఉల్లంఘించి రూ.26వేల కోట్ల చెల్లింపు ● రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు



**అమరావతి:** చట్ట సభలను ఏకపక్షంగా నిర్వహించడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు హెచ్చరించారు. అసెంబ్లీకి అబద్ధాలు చెప్పిన సీఎం జగన్‌రెడ్డికి ప్రివిలేజ్ నోటీస్ ఇవ్వాలని గురువారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నియంతృత్వ ధోరణిలు కొనసాగించే ప్రయత్నాలు దుర్మార్గం అన్నారు. చట్ట సభల ప్రతిష్టకు, గౌరవానికి మచ్చ తెచ్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని కాగ్ నివేదిక ద్వారా బట్టబయలైట్లు చెప్పారు. అబద్ధాలతో ప్రజల్ని మోసం చేసిన వీరికి ప్రివిలేజ్ నోటీసులు ఎందుకు ఇవ్వకూడదని ప్రశించారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టాలను ఉల్లంఘించి అప్పులు చేయడం, ఖర్చులు, వ్యయాలను చట్ట సభల్లో చూపించకుండా దాచిపెట్టడం, తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించేందుకు మళ్లీ అప్పులు తేవడం వంటి ఆర్థిక అవకతవకలను కాగ్ తప్పుబట్టడం వాస్తవం కాదా అని అడిగారు. అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చారని నిప్పులు చెరిగారు. వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన మీడియాపై అసెంబ్లీసాక్షిగా దుష్ప్రచారం చేసిన జగన్‌రెడ్డి, మంత్రి బుగ్గన ఇప్పుడేం సమాధానం చెబుతారని నిలదీశారు.

### నిబంధనలు ఉల్లంఘించి రూ.26వేల కోట్లు చెల్లింపు

ట్రెజరీ నిబంధనలను ఉల్లంఘించి కేవలం ప్రభుత్వ ఉత్తర్వులతోనే రూ.26,839 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. రూ.9,124 కోట్లకు సంబంధించి ఆర్థిక శాఖ వద్ద వివరణే లేదన్నారు. కనీసం జీవోలు కూడా విడుదల చేయకుండా రహస్యంగా రూ.8,891 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఖర్చుల నియంత్రణ, నిర్వహణలో అనేక లోపాలు ఉన్నాయని కాగ్ చెప్పినా చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.

ఆర్థిక వ్యవహారాలు పర్యవేక్షించే రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సైతం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం వెనుక ఏ శక్తి పనిచేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వంలోని జవాబుదారితనంపై ప్రభావం చూపడమే కాక ప్రజాధనం వినియోగంపై విధానపరమైన నియంత్రణను బలహీనపరుస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజాధనం అంటే లెక్కలేదన్నారు. దేశంలోనే అత్యధిక వృద్ధిరేటు సాధించామని సీఎం చెప్పారని, గత ఐదేళ్ల కంటే 20-21 లో అతి తక్కువ వృద్ధిరేటు నమోదైనట్లు కాగ్ స్పష్టం చేసినట్లు తెలిపారు. రెవెన్యూ లోటు రూ.35,541 కోట్లతో ఐదేళ్ల గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. ఇది గత ఏడాదితో పోల్చితే 34.42 శాతం పెరిగిందని తెలిపారు. ద్రవ్యలోటు 39.01 శాతం నుంచి 59.53 శాతానికి చేరుకుందని చెప్పారు.

అంతేకాకుండా, డిసెంబర్ 2020లో ఎఫ్ఆర్‌బిఎం చట్టం సవరించా రని, ఆ చట్టం ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి లేదని చెప్పడం వైసీపీ ప్రభుత్వ బరితెగింపుకు నిదర్శనమన్నారు. రూ.18,975 కోట్లు మూలధన వ్యయం చేశామని చెప్పి అందులో రూ. 6, 278 కోట్లు రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా చూపారని వివరించారు. ప్రభుత్వ పద్దుల్లో ఋణాలను దాచిపెట్టి, చేసిన అప్పుల్లో ఎక్కువ శాతం రెవెన్యూ అవసరాలకే ఖర్చు చేశారని తెలిపారు. ఆస్తుల కల్పనపై ఈ ప్రభుత్వానికి దృష్టిపెట్టలేదన్నారు.

### మూలధన వ్యయం చేయని ప్రభుత్వం

కేంద్ర నుంచి రూ.5,838 కోట్లు పాక్షిక గ్రాంట్లు, బ్యాక్ టు బ్యాక్ లోనుగా పొందినప్పటికీ మూలధన వ్యయం చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని చెప్పారు. సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చామని చెప్పుకునే జగన్ రెడ్డికి స్థానిక సంస్థల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. పంచాయతీలకు సంబంధించిన 14 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.854 కోట్లు విద్యుత్ ఛార్జీలు చెల్లించారని, పంచాయతీ సభ్యుల అనుమతి తీసుకోకుండా నేరుగా చెల్లించడం పంచాయతీ రాజ్ సంస్థల న్యాయమైన హక్కులను ఉల్లంఘించడమేనని ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్రం తన వాటా ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో దాదాపు 2 లక్షల మంది గర్భిణులు ప్రధానమంత్రి మాతృవికాస యోజన కింద ఇచ్చే రూ.5 వేలు కూడా కోల్పోయినట్లు తెలిపారు. ఇదేనా మీరు సాధించిన అభివృద్ధి అని ప్రశ్నించారు.

### ఏకపక్షంగా 23 బిల్లుల ఆమోదం

ప్రజా సమస్యలపై ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా 21 బిల్లులను ఆమోదించుకున్నారని మండిపడ్డారు. కీలక బిల్లులపై కూడా చర్చ జరపకుండా ఆమోదించుకుని చట్ట సభల ప్రాధాన్యతను తగ్గించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్ష శాసనసభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం, ప్రశ్నించిన వారిపై ఎదురు దాడి చేయడం సభ్యుల హక్కులను హరించడమేనని చెప్పారు. చట్ట సభల్లో గూండాయిజం, రౌడీయిజం చేయడం దుర్మార్గమన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను సైతం ఉల్లంఘించి వైఎస్ఆర్‌సీపీ శాశ్వత అధ్యక్షుడిగా ఉండాలని కోరుకోవడం జగన్మోహన్‌రెడ్డి ఫ్యూడల్ మనస్తత్వానికి నిదర్శనమని చెప్పా రు. ప్రజాస్వామ్య సూత్రాలను అనుసరించి రాజకీ యాలు చేయాలనే మనస్తత్వాన్ని జగన్‌రెడ్డి అలవర్చు కోవాలని హితవుపలికారు. కేంద్ర ఎన్నికల సంఘం తప్పుబట్టిన తర్వాత మీడియా, ప్రతిపక్షాలు దుష్ప్రచా రం చేస్తున్నారంటూ వైసీపీ నేతలు ఎదురు దాడికి దిగడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. జగన్ రెడ్డిని శాశ్వత అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు గత జులై 8న జరిగిన పార్టీ ప్లీనరీలో వైసీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి ప్రకటించడం వాస్తవం కాదా అని యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు.

# 41ఏ నోటీసుల ఇవ్వాలని సిఐడికి తెలియదా?

- అంకబాబు అరెస్టు చట్టవిరుద్ధం
- సుప్రీంకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కడమే
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి: సీనియర్ జర్నలిస్ట్, 73 ఏళ్ల వయసు కలిగిన కొల్లు అంకబాబును అరెస్టు చేయడం దుర్మార్గమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. గురువారం రాత్రి ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జగన్‌రెడ్డి సూచనల మేరకు రాత్రివేళ అరెస్టు చేయడం సీఐడీకి అలవాటుగా మారిపోయింది. అరెస్టుకు ముందు 41ఏ నోటీసులు ఇవ్వాలన్న జ్ఞానం కూడా సీఐడీ అధికారులకు లేదా.? 41ఏ నోటీసులు ఇచ్చిన తర్వాతే అరెస్టు చేయాలని ఇప్పటికే అనేకసార్లు న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వానికి వ్యతిరేకం గా సోషల్ మీడియలో పోస్టు పెట్టాడని అరెస్టు చేయడం సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధం. న్యాయస్థానం ఆదేశాలను పక్కనబెట్టి విధ్వంసకుడు జగన్ రెడ్డి ఆదేశాలను సీఐడీ పాటించడం సిగ్గుచేటు. జగన్‌రెడ్డి మెప్పుకోసం సీఐడీ వ్యవహరిస్తే తదనంతర పరిణామాలను ఎదుర్కోక తప్పదు. అంకబాబును ఎక్కడికి తీసుకెళ్తున్నారని



కుటుంబ సభ్యులు అడుగుతుంటే కనీసం సమాధానం కూడా చెప్పడం లేదు. గతంలో రంగనాయకమ్మ అనే వృద్ధురాలిని కూడా ఇలాగే అరెస్టు చేశారు. అంకబాబును తక్షణమే విడుదల చేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# అసెంబ్లీ సాక్షిగా పచ్చిఅబద్ధాలు చెబుతున్న జగన్ రెడ్డి

- హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం తెలుగుజాతిని అవమానించడమే
- ఎన్టీఆర్‌ను ప్రజల గుండెల్లో నుంచి చెరపలేరు!
- వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించి నీతులు చెబుతారా?
- గుడివాడ గుట్కా, వల్లభనేనికి తాడేపల్లి ప్యాలెస్ ముందు ధర్నా చేసే దమ్ముందా?
- 4 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నెలకొల్పిన ఘనత చంద్రబాబుది
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**అమరావతి:** రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థపై నిస్సిగ్గుగా అసెంబ్లీసాక్షిగా జగన్‌రెడ్డి పచ్చిఅబద్ధాలు చెప్పారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆయన మాటలు యథాతథంగా... హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం తెలుగుజాతి మొత్తాన్ని అవమానించడమే. పేరు తొలగించగలవేమో ప్రజల గుండెల్లోని ఎన్టీఆర్‌ను చెరపలేవ్ జగన్ రెడ్డీ. ఎన్టీఆర్ పేరు మార్పుపై గుడివాడ గుట్కా, వల్లభనేని వంశీలకు తాడేపల్లి ప్యాలెస్ ముందు ధర్నా చేసే దమ్ముందా? ఏపీలో నాలుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నెలకొల్పిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయో తెలియకుండా ఈ తుగ్లక్ నేడు చంద్రబాబును విమర్శించడమేంటి? 17 మెడికల్ కాలేజీల నిర్మాణ మంటూ జగన్‌రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపిస్తూ కేంద్రానికి మాత్రం కేవలం ఏడుకాలేజీల ఏర్పాటుకు దరఖాస్తులు పంపాడు. వాటిలో కూడా నాలుగింటిని తిరస్కరించి మూడిటికే ఆమోదం తెలిపింది.

## 1532 ఉద్యోగాలిచ్చి 40 వేలని గొప్పలు

మూడేళ్లలో వైద్యరంగంలో కేవలం 1,532 మాత్రమే శాశ్వత ఉద్యోగాలిచ్చి, 40 వేలకు పైగా ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం జగన్‌రెడ్డికే చెల్లింది. కరోనా మరణాలపైనా తప్పుడు లెక్కలు చెప్పి కేంద్రాన్ని తప్పుదారి పట్టించిన చరిత్ర కూడా జగన్‌రెడ్డిదే.తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో తెలుగుదేశంపార్టీని స్థాపించి పేదలకు పట్టెడన్నం పెట్టి బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన మేరునగధీరుడు ఎన్టీఆర్. అంతటి మహనీయుడికి జగన్మోహన్‌రెడ్డి ఘోర అవమానం చేశారు. విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి దుస్సాహసానికి ఒడిగట్టారు. ఇది యావత్ తెలుగుజాతికి జరిగిన అవమానం. దేవాలయంలాంటి అసెంబ్లీలో యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు సహా వైద్య రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెప్పారు. ఎప్పటిలాగే వాస్తవాలను వక్రీకరించారు. జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారు.



## జగన్ రెడ్డి అబద్ధాలు - వాస్తవాలు

**అబద్ధం:** హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్‌పేరు మార్పుపై చాలా ఆలోచించా. కరెక్టే అనిపించి నిర్ణయం తీసుకున్నా.

**వాస్తవం:** దేశంలోనే మొదటి హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావుకు జగన్‌రెడ్డి ఘోర అవమానం చేశారు. ప్రపంచమంతా అన్నగారి శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ,ప్రతి తెలుగువాడు ఆ మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటున్నవేళ తుగ్లక్ సీఎం దుర్మార్గపు నిర్ణయం తీసుకున్నాడు. విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్సార్ పేరు పెడుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించు కోవడం రాష్ట్ర చరిత్రలోనే చీకటిరోజు. ఈ ఘటనపై ప్రతి ఒక్క తెలుగువారు ఎంతో బాధపడుతున్నారు.వైసీపీ మినహా అన్ని రాజకీయపార్టీలు జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. రాష్ట్రమంతటా ప్రజా సంఘాలు ఆందోళన చేశాయి. ఎన్టీఆర్ పేరు మార్పుపై గుడివాడ గుట్కా కొడాలి నాని, వల్లభనేని వంశీ ఏం సమాధానం చెప్తారు? జగన్‌రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తాడేపల్లి ప్యాలెస్ ముందు ధర్నా చేసే దమ్ముందా మీకు? జగన్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రశ్నించలేని మీకు అన్న గారి పేరు ఉచ్చరించే అర్హత ఎక్కడిది? టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటిరోజే వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడతాం.

**అబద్ధం:** నాడు నాన్న 3 మెడికల్ కాలేజీలు తెచ్చారు. నేను 17 కాలేజీలు కడుతున్నా.

**వాస్తవం:** ఆరోగ్య రంగం అభివృద్ధి, మెడికల్ కాలేజీల నిర్మాణంపై అసెంబ్లీలో జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పాడు. రాష్ట్రంలో వైద్యరంగానికి ఆయన తండ్రి ఎంతో సేవచేశారని,అందుకే వైఎస్‌పేరును యూనివర్సిటీకి పెట్టామంటున్నారు.రాష్ట్రంలో 17ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామంటూ జగన్మోహన్‌రెడ్డి మూడేళ్లుగా అరచేతిలో వైకుంఠం చూపిస్తూనే ఉన్నారు. అలాగే రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నారు. ఏపీలో 13 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయని ఏ2 విజయసాయి ప్రశ్నకు 2021 డిసెంబరు 14న కేంద్రం సమాధానం ఇచ్చింది. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయోకూడా ముఖ్యమంత్రికి తెలియకపోవడం దారుణం కాదా? కట్టు కథలు తర్వాత చెప్పొచ్చుకానీ ముందు కాలేజీల లెక్క సరిచేసుకోండి ముఖ్యమంత్రి గారూ. 13 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో నాలుగు (మంగళగిరి ఎయిమ్స్, తిరుపతి స్విమ్స్ , నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి, అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీ) చంద్రబాబునాయుడు ఏర్పాటు చేశారు. 3 మాత్రమే వైఎస్ తెచ్చినవి. మిగిలిన ఆరూ గతంలోనివి. అలాగే చంద్రబాబు తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సహా పలు ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయగా, ఎన్టీఆర్ హైదరాబాద్‌లో నిమ్స్, విజయవాడలో హెల్త్ యూనివర్సిటీ ఇచ్చారు. ఈ వాస్తవాలు దాచాలన్నా దాగవని జగన్‌రెడ్డి గుర్తిస్తే మంచిది. అసెంబ్లీలో మాట్లాడేప్పుడైనా జగన్‌రెడ్డి నిజాలు మాట్లాడాలి కదా. బటన్ నొక్కి శిలాఫలకాలు వేస్తే మెడికల్ కాలేజీలు పూర్తయినట్లేనా? జగన్ రెడ్డి చెబుతున్న 17 మెడికల్ కాలేజీలు బూటకమే. అనకాపల్లికి చెందిన సాయికుమార్ సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు 2022, సెప్టెంబరు 1న కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ స్పష్టమైన సమాధానం ఇచ్చింది. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుపై కేంద్రానికి ఏపీ ప్రభుత్వం కేవలం 7మాత్రమే అప్లికేషన్లు పంపగా, మూడింటికి ఆమోదం తెలిపి నాలుగు అప్లికేషన్లు తిరస్కరించినట్లు అందులో స్పష్టంగాఉంది. అంటే 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం బూటకమని అర్ధమవుతోంది. ఏలూరు, మార్కాపురం, పులివెందుల, విజయనగరం, పాడేరు, పిడుగురాళ్ల, మచిలీపట్నంలో మెడికల్‌కాలేజీల ఏర్పాటుకు అప్లై చేయగా పాడేరు, మచిలీపట్నం, పిడుగురాళ్లలో నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. దీనికి సీఎం సహా వైసీపీ నేతలు ఏం సమాధానం చెప్తారు?

**అబద్ధం:** మూడేళ్లలో వైద్యరంగంలో 40 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాదే.

**వాస్తవం:** అవి కట్టుకథలు. 2021-22లో సీఎం స్వహస్తాలతో భారీ పత్రికా ప్రకటనతో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ మూడేళ్లలో వైద్యరంగంలో ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య కేవలం 13,987. అందులోనూ 10,341కాంట్రాక్ట్ ఉద్యోగాలైతే, శాశ్వత ఉద్యోగాలు కేవలం 1,532 మాత్రమే. 2,114 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు. ఇదేనా మీరు చెబుతున్న వైద్యరంగంలో విప్లవమంటే?

**అబద్ధం:** ఆరోగ్యశ్రీ పేదల పాలిట వరం

**వాస్తవం:** ఈ విషయంలో జగన్ రెడ్డి అబద్ధాలు అల్లేస్తున్నారు. కరోనా సమయంలో ఆరోగ్యశ్రీ కింద వైద్యం మా వల్ల కాదని సీఎం సొంత జిల్లాలోనే ఆస్పత్రులు బోర్డులు పెట్టింది వాస్తవం కాదా? మరిదీనికేం సమాధానం చెప్తారు? టీడీపీ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.5 వేల కోట్లకు పైగా ఖర్చు చేశాం. కానీ, నేటి జగన్ సర్కారు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న నెట్ వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.600 కోట్లకు పైగా బకాయిలు పెట్టి ఆ పథకాన్ని నిర్వీర్యం చేస్తోంది.

(మిగతా వివరాలు 7వ పేజీలో)

# వెన్నుపోట్లకు కేరాఫ్ మీరే కదా సజ్జలా?

- వైసిపి కబ్జాచేసి కొట్టుకొచ్చిన పార్టీ కాదా?
- తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిందెవరు?
- గొడ్డలిపోటుతో బాబాయిని వేసేసిందెవరు?
- మాజీమంత్రి పీతల సుజాత ధ్వజం

**అమరావతి:** ఎన్టీఆర్‌కి వెన్నుపోటు పొడిచి ఆ జీవితాన్ని నాశనం చేసిన లపాకీ లక్ష్మీపార్వతిని పక్కన పెట్టుకొని సజ్జల అండ్ కో వెన్నుపోటు గురించి మాట్లడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మాజీ మంత్రి పీతల సుజాత తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... సజ్జల రామకృష్ణారెడ్డి, జగన్‌రెడ్డి చెప్పే ప్రవచనాలు వినడానికి ప్రజలు అమాయకులు కాదు. బాబాయిని గొడ్డలిపోటుతో వేసేసిపిన్నమ్మ తాళి తెంచడం ఏ పోటుకిందకు వస్తుందో సజ్జల చెప్పాలని డిమాండ్ చేశారు. వెన్నుపోటు, గొడ్డలిపోటుకు కేరాఫ్ వైసిపి మాత్రమేనని అన్నారు. ఈ మేరకు తొమ్మిది ప్రశ్నలను సజ్జలకు సంధించిన పీతల సుజాత... వాటికి సమాధానం చెబితే ఎవరు వెన్నుపోటుదారులో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు.

1. సకలశాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి వెన్నుపోటు అంటూ పాచిపాటను అరిగిపోయిన గ్రామ్ ఫోన్‌రికార్డులా పదేపదే మాట్లాడటం దొంగే దొంగ అని అరచినట్లుగా ఉంది.
2. ఎన్టీఆర్‌ని పక్కపోటు పొడిచి ఆయన ప్రతిష్టను మసకబార్చి, శిఖరాగ్రం లాంటి ఆ మహనీయుని జీవితాన్ని సర్వనాశనం చేసిన లక్ష్మీ పార్వతిని పక్కన పెట్టుకొని సజ్జల, జగన్‌రెడ్డిలు వెన్నుపోటు అనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది.



3. అధికారదాహంతో బాబాయిని గొడ్డలిపోటుతో కడతేర్చి పిన్నమ్మ తాళిబొట్టు తెంచడం ఏపోటు అంటారో పూర్వాశ్రమంలో సీనియర్ జర్నలిస్టు కూడా అయిన సజ్జల చెప్పాలి.

దానిని ఏమంటారు... గుండెపోటా? గొడ్డలిపోటా? వెన్నుపోటా? ముందుగా చెప్పాలి.

4. అసలు మీ పార్టీ వ్యవస్థాపకుడు ఎవరు? శివకుమార్ అనే వ్యక్తి పెట్టిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైఎస్ ఆర్ సీపీ)ని మీకు అచ్చివచ్చిన,చేయితిరిగి విద్య అయిన కబ్జాతో లాక్కొని వెన్నుపోటు పొడిచింది ఎవరు? వైసీపీని కబ్జా చేసింది నువ్వు, నీ ఎ1 కాదా?
5. లక్ష కోట్ల ప్రజాధనం దోపిడీకి నీకు అవకాశం కల్పించిన కాంగ్రెస్‌పార్టీపై కృతజ్ఞతలేకుండా వెన్నుపోటు పొడిచింది మీ దొంగలబండి బ్యాచ్ కాదా?
6. మీ రాజకీయ ఉన్నతికి, ఆర్థిక మూలాలకు కారణమైన కాంగ్రెస్‌ను పదవీకాంక్షతో నట్టేటముంచడమే కదా అసలైన వెన్నుపోటు అంటే?
7. రాజకీయ అవసరం తీరాక గౌరవాధ్యక్ష పదవి నుంచి తల్లిని గెంటేసి కన్నతల్లికే వెన్నుపోటు పొడిచిన మీరు చంద్రబాబు గురించి మాట్లాడేది.
8. ఆస్తిలో చెల్లికి వాటా ఇవ్వాల్సి వస్తుందని ఎన్టీఆర్ తెచ్చిన చట్టానికి తూట్లు పొడిచి తోబుట్టువుకు చెందాల్సిన వేలకోట్ల ఆస్తులను కాజేసి ఆమెను వెన్నుపోటు పొడవడమేగాక పక్కరాష్ట్రానికి తరిమేసింది మీరు కాదా?
9. మద్యనిషేదం చేస్తామని మహిళలను వంచించి వారి ఓట్లతో అధికారపీఠాన్ని దక్కించుకున్న మీరు మాటతప్పి,మడమతిప్ప మద్యం ఆదాయాన్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చి యావత్ మహిళాలోకానికి వెన్నుపోటు పొడిచింది మీరుకాదా?

నవరత్నాలను నవరంధ్రాలుగా మార్చి అయిదు కోట్ల ప్రజలను వెన్నుపోటు పొడిచి... ఆ తప్పులను వాటిని కప్పిపెట్టుకోవడానికి ఎదుటివారిపై నిందలు వేస్తారా? వెన్నుపోటు పొడవడంలో జె-గ్యాంగ్ బుస్సీ దొరను మించిపోయారు. మీ వెన్నుపోటు కప్పిపెట్టుకోవడానికి ఎదుటివారిపై బురద జల్లుతూ నాటకాలు ఆడుతున్నారు. మీకున్న దుష్ట బుద్ధి, దౌర్భగ్య ఆలోచనలను నిష్కళంక రాజకీయనేత చంద్రబాబునాయుడుకు ఆపాదిస్తే నమ్మడానికి, వినడానికి తెలుగు ప్రజలేం అమాయకులు కాదు.కొందరిని కొంతకాలం మాత్రమే మోసంచేయగలరు. అందరినీ అన్నికాలాల్లో మోసం చేయలేరన్న నగ్న సత్యాన్ని గుర్తెరిగి మసలు కోవాలని జగన్, సజ్జలకు పీతల సుజాత హితవు పలికారు.

## అసెంబ్లీ సాక్షిగా పచ్చిఅబద్ధాలు చెబుతున్న జగన్ రెడ్డి

***ముఖ్యమంత్రి సహాయనిధి:*** రాష్ట్రంలో పేదలకు ఆరోగ్య పరమైన ఇబ్బందులు వచ్చినప్పుడు వారిని ఆదుకునే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి పనిచేస్తుంది. 2014-19 మధ్య ఐదేళ్లలో సీఎంఆర్ఎఫ్ ద్వారా చంద్రబాబు ఎముకలేని చేయిలాగా సాయం చేశారు. రూ. 1,523 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధికి వెచ్చించి ఏడాదికి సగటున రూ. 304కోట్లు ఖర్చు చేసి లక్షలాది మందిని ఆదుకున్నారు. జగన్‌రెడ్డి చేసింది ఏంటయ్యా అంటే ఈ మూడేళ్లలో సీఎంఆర్ఎఫ్‌ను ఐసీయూలోకి నెట్టేయడమే.దాని కింద ఈ మూడేళ్లలో కేవలం రూ. 429 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి పడేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా టీడీపీ ప్రభుత్వం ఏడాదికి సగటున రూ. 304 కోట్లు ఖర్చు చేస్తే జగన్‌రెడ్డి ఇచ్చింది ఏడాదికి సగటున రూ. 143 కోట్లు మాత్రమే.

***అబద్ధం:*** ప్రభుత్వాస్పత్రుల్లో అధునాతన పరికరాలు అమర్చి రూపురేఖలు మార్చేశాం.

***వాస్తవం:*** ప్రభుత్వ ఆస్పత్రులకు వైద్య పరికరాలు సరఫరా చేసిన కాంట్రాక్టర్ల సంఘం అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైజ్ ఇండస్ట్రీ వారు సరఫరా చేసిన వైద్యపరికరాలకు డబ్బు చెల్లించ నందున రాష్ట్రానికి రెడ్‌నోటీస్ జారీ చేసిన మాటవాస్తవం కాదా? వందశాతం అడ్వాన్స్ అందితేనే పరికరాలు సరఫరా చేయాలని రెడ్ నోటీస్‌లో పేర్కొంది నిజం కాదా? ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మార్చడమంటే ఇదేనా?

***అబద్ధం:*** రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థను దేశంలోనే మెరుగ్గా తీర్చిదిద్దాం.

***వాస్తవం:*** 2017-18లో చంద్రబాబుహయాంలో నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో మన రాష్ట్రానికి ఇంక్రిమెంటల్ ర్యాంకింగ్‌లో 4వ స్థానం దక్కగా, అదే జగన్ సర్కారులో 2019-20లో 10వ స్థానానికి పడిపోయిన మాట వాస్తవం కాదా?

***అబద్ధం:*** 104, 108 సేవలను మెరుగు పరిచి వేల మంది ప్రాణాలు కాపాడాం.

***వాస్తవం:*** ఫోన్ చేయగానే కుయ్ కుయ్ మంటూ వచ్చేాయన్న అంబులెన్స్‌లు కరోనావిపత్తులో సకాలంలో రాక వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్కో అంబులెన్స్‌లో 15,20మంది లెక్కన కుక్కికుక్కి తరలించిన దృశ్యాలు మనం చూడలేదా? 108 వాహనాల కొనుగోలు,నిర్వహణ పేరుతో ఏ2 విజయసాయిరెడ్డి అల్లుడు కంపెనీఅరబిందోతో ఒప్పందం కుదుర్చుకుని రూ. 307కోట్లు అవి నీతికి పాల్పడింది వాస్తవం కాదా జగన్‌రెడ్డీ? ఆరోజు మేము ఆధారాలతో సహారుజువు చేశాం. ముందు వాటికి సమాధానం చెప్పు.

***అబద్ధం:*** కరోనా సేవల్లో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచాం.

***వాస్తవం:*** జగన్‌రెడ్డి అసమర్థత, నిర్లక్ష్యానికి రాష్ట్రంలో కొవిడ్ విలయతాండవాన్ని అందరూ చూశారు. ఆక్సిజన్ సకాలంలో సరఫరా చేయకపోవడతో రాష్ట్రవ్యాప్తంగా 110మంది చనిపోయారు. కరోనా కిట్లు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలులో కోట్ల అవినీతికి పాల్పడ్డారు. చివరకు కరోనా మరణాలపై తప్పుడు లెక్కలు చెప్పారు. ఏపీలో కరోనా బారిన పడి 14, 733 మంది చనిపోయారని అధికారిక లెక్కలుచెప్పి 47,228 మందికి నష్టపరిహారం చెల్లించామని కేంద్రానికి లేఖ రాశారంటే ఇంతకంటే మోసకారి ప్రభుత్వం ఎక్కడైనా ఉంటుందా? కరోనా మృతుల కుటుంబాలకు చెల్లించాల్సిన రూ. 1100 కోట్ల నిధులను రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధి నుంచి పీడీ ఖాతాలకు మళ్లించడంపై సుప్రీంకోర్టు చివాట్లు పెట్టినా వైసీపీ ప్రభుత్వానికి సిగ్గు రాలేదు.

### ప్రభుత్వాస్పత్రుల దుస్థితి

మూడేళ్లుగా ప్రభుత్వాస్పత్రులను నరక కూపాలుగా మార్చేశారు. కనీస మౌలిక సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతుంటే చోద్యం చూస్తున్నారు. నెల్లూరులోని ఆస్పత్రిలో వైద్యులు లేక సెక్యూరిటీ గార్డు, స్వీపర్లు వైద్యం చేయడంతో రోగి మృతి చెందాడు. ఒక్క నెల్లూరే కాదు అన్ని ఆస్పత్రుల్లోనూ ఇదే దుస్థితి. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పడం మాని ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపుపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్ కు ఫిర్యాదు చేశాం. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడతామని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు.

# బీసీ సాధికారసభ విజయంతో వైసీపీ వెన్నులో వణుకు

- వైసిపి మంత్రులకు సిగ్గనేది ఉందా?
- ఎప్పటికైనా బిసిల పార్టీ తెలుగుదేశమే
- రూ.8 లక్షల కోట్లు అప్పు చేసి బీసీల కోసం ఒక్క రూపాయి ఖర్చు చేశారా?
- టీడీపీ బీసీల పార్టీ.. జగన్ రెడ్డి మాటలు బీసీలు నమ్మరు
- బీసీలకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధం
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ



**అమరావతి:** బీసీల పార్టీ అంటే తెలుగుదేశమేనని నిన్న విజయవాడలో జరిగిన టీడీపీ బీసీ సాధికార సభకు హాజరైన లక్షాలాది మందిని చూసి అర్థమైపోయి వైసీపీ వెన్నులో వణుకు మొదలైందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ చెప్పారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా...టీడీపీకి బీసీల మద్దతు చూసి భయంతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి అరకొర పదవులు పొందిన బీసీ నేతల చేత ప్రెస్ మీట్లు పెట్టించి, తాడేపల్లి స్క్రిప్ట్ చదివిస్తున్నారు. మూడేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రూ.8 లక్షల కోట్లు అప్పులు తెచ్చారు. వాటిలో కనీసం ఒక్క రూపాయి బీసీలకు ఖర్చు చేశారా? బీసీలకు ఖర్చు చేయపోగా తెచ్చిన అప్పులకు జగన్‌రెడ్డి పన్నుల రూపంలో బడుగు, బలహీన వర్గాల రక్తం పిండుతున్నారు. బీసీ సబ్‌ప్లాన్‌కి చంద్రబాబు రూ.36 వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి సబ్ ప్లాన్‌కి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించ లేదు. బీసీలకు పారిశ్రామిక రాయితీలు రద్దుచేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగనీయకుండా అడ్డుకున్నారు. 11 వేల ఎకరాల బీసీల భూములు లాక్కున్నారు. స్థానిక సంస్థలలో బీసీ నాయకత్వాన్ని పెంపొం దించాలనే ఉద్దేశంతో చంద్రబాబునాయుడు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తే జగన్‌రెడ్డి కోత విధించి 16,800 మంది బీసీలను స్థానికసంస్థలకు ప్రజాప్రతినిధులు కాకుండా అడ్డుకున్నారు. సామాజిక న్యాయం అంటే ఇదేనా? జగన్ రెడ్డి బీసీల నిధులు రూ.26వేల కోట్లు దారి మళ్లించారు. ఈ విషయం వైసీసీలోని బీసీ మంత్రులు, నాయకులకు తెలియదా? చంద్రబాబు బీసీలకు ఇచ్చిన పెళ్లి కానుకను సైతం జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారు. చంద్రబాబు వేల కోట్ల రూపాయలతో 1200 బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడితే జగన్‌రెడ్డి వాటిని నిలిపివేశారు. చేతివృత్తుల వారికి ప్రోత్సాహం అందించేందుకు ఆదరణ పథకం కింద రూ.1000 కోట్లకు పైగా నిధులు కేటాయించి పనిముట్లు అందజేస్తే ఆ పథకాన్ని కాల రాసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిది.

## 50వేల మందికి కూడా ఇవ్వని నేతన్న నేస్తం

రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది చేనేత కార్మికులుంటే కనీసం 50 వేల మందికి కూడా నేతన్న నేస్తం ఇవ్వటం లేదు. 56 కార్పొరేషన్లు పెట్టామని గొప్పలు చెబున్నారు తప్ప వాటికి కనీసం ఒక్క రూపాయి కేటాయించారా? అక్కడ కూర్చోడానికి కుర్చీలు కూడా లేవు. నిధులు, విధులు లేని పదవులు మాకెందుకని ఆ కార్పోరేషన్ల చైర్మన్లే తమ గోడు వెల్లబోసుకుంటున్నారు.

## రాష్ట్రం నలుగురు రెడ్లకు అప్పగింత

జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాలుగు భాగాలు చేసి తన సామాజికవర్గం వారికి కట్టబెట్టారు. ఉత్తారాంధ్రలోని మూడు జిల్లాలు వైవీ.సుబ్బారెడ్డికి, ఉభయ గోదావరి జిల్లాలను మిథున్ రెడ్డికి, కృష్ణా, గుంటూరు జిల్లాలను అయోధ్య రామిరెడ్డికి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాలను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలు సజ్జల రామకృష్ణారెడ్డికి కట్టబెట్టి బీసీ మంత్రులని, ఎమ్మెల్యేలని బంట్రోతుల కంటే హీనంగా చూస్తున్నారు. టీటీడీ చైర్మన్‌గా టీడీపీ ముగ్గురు బీసీలకు అవకాశం కల్పిస్తే జగన్‌రెడ్డి మాత్రం బీసీకి అవకాశం ఇవ్వకుండా తన బాబాయి వైవీ సుబ్బారెడ్డికే కట్టబెట్టారు. 24 మంది ముఖ్యమంత్రి సలహాదారుల్లో బీసీ ఒక్కరే, 12 మంది యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌లలో బీసీ ఒక్కరే, 30 మంది ప్రభుత్వ న్యాయవాదులు ఉంటే వారిలో బీసీలు అయిదురు మాత్రమే. ఇలా చెప్పుకుంటూ పోతే బీసీలకు జగన్ రెడ్డి చేసిన ద్రోహం చాలా ఉంది.సిగ్గులేని వైసీపీ ప్రభుత్వం 126బీసీ కులాలలో కేవలం 4 కులాలకు అరకొరగా సాయం చేసి ఉద్ధరించామని అసెంబ్లీ సాక్షిగా చెప్పి ఇప్పుడు సిగ్గు లేకుండా ప్రెస్ మీట్లు పెట్టి అబద్ధాలు చెప్పిస్తారా? 20 లక్షల మంది మత్స్యకారులుంటే లక్ష మందికి మాత్రమే మత్స్యకార భరోసా ఇస్తున్నారని కూడా అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. చేనేతలకు సబ్సిడీలు ఏమీ ఇవ్వలేదని ఆర్టీఐ ద్వారా ప్రభుత్వమే చెప్పింది. చేనేతలకు రూ.111 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదే.చంద్రబాబు హయాంలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా వేలాది మంది లబ్ధి పొందారు. కానీ వాటిని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారు.

## వైసీపీ వచ్చిన తరువాత 39 మంది బీసీల హత్య

వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో 39 మంది బీసీలను హత్య చేశారు. ఇక బీసీ మహిళలపై అత్యాచారాలు లెక్కలేనన్ని. టీడీపీ హయాంలో రజక కార్పొరేషన్ ద్వారా ప్రతి ఒక్క గ్రూపుకి రూ.10 లక్షలకు పైగా 7వేల గ్రూపులకి సబ్సిడి రుణాలు ఇచ్చారు. మత్సకారులకి 75శాతం సబ్సిడీతో పడవలు, వలలు ఇచ్చారు. నాయీ బ్రాహ్మణులని ఆదుకున్నారు. 16 యూనివర్సిటీలలో 9 మంది బీసీలను వీసీలుగా నియమించారు. నామినేటెటెడ్ పోస్టులలో 90శాతం బీసీలకే ఇచ్చారు. జగన్‌రెడ్డి పదే పదే బీసీలకు రాజ్యసభ పదువులిచ్చామని చెప్పుకుంటున్నారు. వాళ్లలో ఒకరేమో జగన్ రెడ్డి కేసుల్లో సహనిందితుడు, మరోకరేమో డబ్బులిచ్చి పదవి కొనుక్కున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒక ప్రాంతంలో నాయి బ్రాహ్మణులు టీడీపీకి ఓటు వేశారని ఊరు నుంచి వెలివేసిని ఘనత వైసీపీది. గత ఎన్నికల్లో కులాల మధ్య చిచ్చులు పెట్టి వైసీపీ అధికారంలోకి వచ్చింది. మళ్లీ అదే ప్రయత్నం చేయాలనుకుంటే ఈసారి వైసీపీ ప్రణాళిక పారదు. టీడీపీ చెందిన బీసీ నేతలపై జగన్ రెడ్డి కక్ష కట్టి అక్రమ కేసులు బనాయించి కోర్టులు చుట్టూ తిప్పుతున్నారు. బీసీల పార్టీ అంటే తెలుగుదేశమే, వైసీపీ నేతలు ఇకనైనా కాకమ్మ కబుర్లు ఆపండి. జగన్ రెడ్డి మాయమాటలు బీసీలు నమ్మరు. బీసీలకు ఎవరేం చేశారో సాక్ష్యాలతో సహా ఎప్పుడైనా, ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్దమని పంచుమర్తి అనురాధ సవాల్ విసిరారు.

# ప్రజాగ్రహ జ్వాలల్లో మీ ప్రభుత్వం తగలబడిపోవడం ఖాయం!

## పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య




అమరావతి: మొన్న అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్య అని పెట్టి ఆ మహనీయుని అవమానించారు, నేడు ప్రజానేత ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీ నుంచి తొలగించి యావత్ తెలుగుజాతిని అవమానించారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై రామయ్య స్పందిస్తూ.. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి మహనీయుడు ఎన్టీఆర్ పేరు తొలగించి తన వైఎస్సార్ పేరు పెట్టుకోవడం దుర్మార్గం. ఈ ప్రతిపాదనను వెంటనే విరమించాలని డిమాండ్ చేశారు. లేదంటే మీ ప్రభుత్వం ప్రజాగ్రహ జ్వాలల్లో తగలబడిపోవడం ఖాయమని రామయ్య పేర్కొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులపై చర్చకు వచ్చే దమ్ముందా?

- చంద్రబాబు పాలనలోనే బీసీలకు అత్యధిక నిధులు
- ఒక్కో రెడ్డికి ఒక్కో ప్రాంతం అప్పగింత
- చంద్రబాబు హయాంలోనే కాన్సెప్ట్ స్కూళ్ళు
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్



**అమరావతి:** బీసీ మంత్రులు వేణుగోపాల్ కృష్ణ, కారుమూరి నాగేశ్వరరావు, జోగి రమేష్, ఇతర బీసీ మంత్రులకు బడ్జెట్‌లో కేటాయింపులపై చర్చకు వచ్చే దమ్ముందా? అని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సవాల్ విసిరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్ రెడ్డి కేబినెట్‌లోని మంత్రులు సజ్జల ఇచ్చిన స్క్రిప్ట్ ని చదవుతున్నారే తప్ప మరొకటి లేదు. బీసీలు రాష్ట్రానికి వెన్నుముక అని చెప్పే మంత్రులకు వెన్నుముకలేదని తెలుస్తోంది. బీసీ మంత్రుల ప్రకటనలు చూస్తుంటే మతిపోతోంది. వారిది ఉత్తుత్తి ఆర్భాటం తప్ప మరొకటికాదు. బీసీల్లో ఎక్కడ చూసినా నిస్పృహ కనపడుతోంది.

## అధికారం, అహంకార మదం

జగన్ రెడ్డి అధికారం, అహంకార మదంతో వ్యవహరిస్తున్నారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు, రాష్ట్రానికి బ్యాక్ బోన్ అని అన్న జగన్ నేడు నయవంచన మాటలు మాట్లాడుతున్నారు. బీసీలకు వున్న వెన్నుముకను లేకుండా చేస్తున్నారు. జగన్ రెడ్డి పరిపాలన విధానం అస్తవ్యస్తంగా వుంది. చెల్లుబోయిన గోపాలకృష్ణ మాట్లాడిన మాటలు ఎక్కడా చెల్లుబాటు కావు. కేబినెట్‌లో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి ఎంత మందికి ఇచ్చారు? అధికారిక పదవులు, కార్పొరేషన్ పదవులు, సలహాదారు పదవులు 730 మంది రెడ్ల సామాజిక వర్గానికి ఇచ్చి, అక్కడక్కడ అరకొరగా బీసీ పదవులు ఇచ్చారు. ఇదేనా బీసీలకు అధికారం కల్పించడమంటే, న్యాయం చేయడమంటే? చెల్లుబోయిన గోపాలకృష్ణ కాదు.. చెల్లనటువంటి గోపాలకృష్ణ.

## ఒక్కో రెడ్డికి ఒక్కో ప్రాంతం అప్పగింత

సీఎం రాష్ట్రాన్ని నాలుగు ముక్కలు చేసి, నాలుగు ప్రాంతాలను నలుగురురెడ్లకి అప్పజెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాలు ఒక రెడ్డిని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మిథున్ రెడ్డిని కాదని ఏమైనా చేయగలరా వేణుగోపాల్ కృష్ణ? మీరు మాటలకు తప్ప చేతలకు పనికిరారు. జగన్‌రెడ్డి మంత్రివర్గంలోని వారంతా అసమర్థులు. వారికి జగన్ మాటలకు వత్తాసు పలక డానికి నోరెలా వస్తుంది?బీసీ మంత్రులకు తాము బీసీ అని చెప్పుకోవడానికి సిగ్గనిపించడంలేదా?మంత్రి పద వులు కట్టబెట్టినంత మాత్రాన బీసీలలో ఆత్మ స్థైర్యం, ఆత్మ గౌరవంరాదు.బీసీలకు కావాల్సిన మనో ధైర్యాన్ని ప్రభుత్వం నుంచే అందించే కార్యక్రమాలను చేయాలి.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన చంద్రబాబు

రాష్ట్రంలో బీసీలకు చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లను కల్పించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు. రాజకీయ అధికారాన్ని కల్పించిన చంద్రబాబు గొప్ప వారా? లేక రిజర్వేషన్లలో 10 శాతం తగ్గించి 6,800 రాజకీయ పదవులను బీసీలకు దూరం చేసిన జగన్ రెడ్డి గొప్పవారా? మీరు నిజమైన బీసీ అయితే బీసీ కులాల మీద అభిమానం ఉంటే, బీసీ ఆత్మగౌరవాన్ని నిలుపుకోవాలనే ఆలోచన మీకుంటే వాస్తవాలు మాట్లాడాలి. నేడు చంద్రబాబు నాయుడు, లోకేష్ ని తిడితే మీ మంత్రి పదవులు నిలబడతాయి అను కుంటున్నారు. బీసీలమని బీసీలకు వెన్నుపోటు పొడవవద్దు. కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫీజు రియింబర్స్ మెంటుతో బీసీ పేద విద్యార్థులకు చాలా పెద్ద చదువులు చదివించాం అంటున్నారు. అతను మంత్రి కాక ముందు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో 16,40,000 మందికి ఫీజు రియింబర్స్ మెంటు సౌకర్యం కల్పించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంత మందికి ఫీజు రియింబర్స్ మెంటు సౌకర్యం కల్పిస్తున్నారు? కేవలం 10లక్షల మందికి కల్పించి 6 లక్షల 40వేల మందికి ఫీజు రియింబర్స్ మెంటు ఎగ్గొట్టారు. రాష్ట్రంలో ఫీజు రియింబర్స్ మెంటుని ఎగ్గొట్టింది వాస్తవం కాదా? పెద్ద చదువులు అంటే ఇంటర్మీడియటా, డిగ్రీనా? పీజీ పెద్ద చదువు కాదా? పీజీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంటు ఎగ్గొట్టి, నిలుపుదల చేసి మోసం చేసింది జగన్ రెడ్డి ప్రభుత్వం కాదా?

## చంద్రబాబు హయాంలోనే కాన్సెప్ట్ స్కూళ్ళు

ఎవరు బీసీల కోసం పాటుపడ్డారో అసెంబ్లీ సాక్షిగా మీరు చెప్పిన ప్రకటనలు చెబుతున్నాయి. మీ సాక్షి పత్రికలో ప్రచురించిన ప్రకటనలు దానికి అద్దం పడు దున్నాయి.ఇంగ్లీష్ మీడియంను అడ్డుకున్నవ్యక్తి చంద్ర బాబునాయుడు అని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కాన్సెప్ట్ స్కూళ్ళని తీసుకొచ్చారు. ఇంగ్లీషు మీడియంని హై స్కూల్ స్థాయిలో ప్రవేశ పెట్టారు. ఇంగ్లీషు, తెలుగు రెండు భాషలలో చదువుకునేలా చేశారు. తల్లి భాషను విడవకూడదని, ఎవరు ఏది కోరుకుంటే ఆ భాషలో చదువుకొనే రీతిలో కాన్సెప్ట్ స్కూళ్ళని పెట్టారు. ఇంగ్లీషుని ప్రవేశ పెట్టి ఆసక్తి వున్నవారికి సహకార మందించారు. వైసీపీ నాయకు లు కళ్ళున్న గుడ్డి వారుగా మారారు కాబట్టే వాస్తవ లేమిటో, అవస్తావాలేమిటో గుర్తించలేకున్నారు. చంద్ర బాబునాయుడు జగన్ రెడ్డిలా మోసపు మాటలు చెప్పలేదు.

## చంద్రబాబు పాలనలో బీసీలకు అత్యధిక నిధులు

చంద్రబాబు హయాంలో 2014-2015 లో ఈ రాష్ట్రానికి వచ్చిన ఆదాయంలో 40శాతం నిధుల్ని రెవెన్యూ ప్లస్ ఎక్సపెండిచర్ కింద బీసీలకు ఖర్చు చేశారు. 2015-2016లో 29 శాతం, 2016-2017లో 32శాతం, 2017-2018లో 28 శాతం ఖర్చు పెట్టారు. 2019-2020లో వైసీపీ ప్రభుత్వం బీసీల కోసం 28 శాతం ఖర్చు చేసింది. 2020-2021లో అధిక అప్పులు చేసి బీసీల కోసం ఖర్చు చేసింది కేవలం 26 శాతం. 2021-2022లో 26 శాతం ఖర్చు చేశారు.

బీసీల అభ్యున్నతి కోసం, వాళ్ళ చదువుల కోసం, ఉపాధి ఉద్యోగాల కోసం పోరాడిన వ్యక్తి చంద్రబాబు. దీన్ని రాష్ట్రంలో ఉన్న బీసీలు, దళితులు గమనించాలి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాపు భవన్‌కు బడ్జెట్‌లో రూ.20 కోట్లు పెడితే వైసీపీ ప్రభుత్వం ఏమీ ఖర్చు పెట్టలేదు.

వేణుగోపాల్ కృష్ణ, కారుమూరి నాగేశ్వరరావు, జోగి రమేష్ ఇతర బీసీ మంత్రులు బడ్జెట్‌లో కేటాయింపులపై చర్చకు వస్తారా? బడ్జెట్‌లో కేటాయింపులకి, ఖర్చు పెట్టడానికి పొంతన లేదు. ఏ బీసీ కులానికీ న్యాయం జరగలేదని మాజీ ఎమ్మెల్యే కూన రవి కుమార్ స్పష్టం చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబును విడుదల చేయాలని డీజీపీకి చంద్రబాబులేఖ



**అమరావతి:** సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబు అరెస్ట్ అక్రమమని, అతనిని వెంటనే విడుదల చేయా లని కోరుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గురువారం డీజీపీకి లేఖ రాశారు.ం73 ఏళ్ల వయసున్న ఒక సీనియర్ జర్నలిస్ట్‌ను కేవలం వాట్స్ యాప్ పోస్ట్ కారణంగా అరెస్ట్ చెయ్యడం అక్రమం అన్నారు.

అనారోగ్య సమస్యలు ఉన్న ఆయనను విడుదల చెయ్యాల న్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవ హరించారన్నారని పేర్కొన్నారు.

## జగన్ ఫాసిస్ట్ మనస్తత్వాన్ని చాటుతున్న అరెస్టు

73 ఏళ్ల వయసున్న ఒక జర్నలిస్ట్‌ను అరెస్ట్ చెయ్యడం జగన్ ఫాసిస్ట్ మనస్తత్వాన్ని చాటుతుందని చంద్ర బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాట్స్ యాప్‌లో ఒక వార్తను ఫార్వర్డ్ చేసిన కారణం గానే అరెస్ట్ చెయ్యి డాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. అక్రమ కేసులు, అరెస్ట్‌లతో సీఐడీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడుతోందని విమర్శించారు. విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టుబడిన విషయం వాస్తవం కాదా? ఆ వార్తను ఫార్వర్డ్ చేస్తే తప్పు ఏంటని ప్రశ్నించారు. వెంటనే అంకబాబును విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.

# అంకబాబు అరెస్టు మీడియాపై దాడిచేయడమే!

## మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు - కుటుంబసభ్యులకు పరామర్శ




**అమరావతి:** సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు అరెస్ట్ చేయడం మీడియాపై దాడి చేయడమేనని మాజీ మంత్రి దేవి నేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం రాత్రి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబును అరెస్టు చేయగా, విజయవాడలోని వారి నివాసానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ అరెస్టును తీవ్రంగా ఖండించిన ఉమా మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని సీనియర్ జర్నలిస్ట్ అంకబాబును అరెస్టు



చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే జర్నలిస్ట్ అంకబాబును విడుదల చేయాలని, ఆయనకు ఏం జరిగినా అక్రమ అరెస్టు చేసిన ముఖ్యమంత్రి జగన్ దే బాధ్యత అని తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో కేజీల కొద్దీ బంగారం దొరికితే తెచ్చిన వారిని వదిలేసి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వారిని అరెస్టు చేస్తారా? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? ఇది మీడియాపై దాడి చేయడమేనని అన్నారు.?

### పోలీసులకు ఫిర్యాదు

అంకబాబును సిఐడి పోలీసుల పేరుతో కొందరు వచ్చి అక్రమంగా తీసుకెళ్లడంపై ఆయన భార్య విజయ విజయవాడ సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న తన భర్తకు ఏంజరిగినా సిఐడి పోలీసులదే బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. విజయ వెంట మాజీ మంత్రి దేవినేని ఉమా, టిడిపి వాణిజ్య విభాగం నేత డూండీ రాకేష్, టిడిపి లీగల్ సెల్ నాయకుడు గూడపాటి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

### డూండీ రాకేష్ ఖండన

73 ఏళ్ల వయసున్న సీనియర్ జర్నలిస్ట్ అంక బాబును రాత్రి 8 గంటల ప్రాంతంలో 8 మంది సీఐడీ అధికారుల పేరుతో వచ్చి కనీసం ఎక్కడికి తీసుకెళు తున్నారనే సమాచారాన్ని కూడా కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా అరెస్ట్ చేసి తీసుకెళ్లడం చాలా దారుణమని తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్ పేర్కొన్నారు. దీనిని తెలుగు వాణిజ్య విభాగం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి పేరు మారిస్తే ఊరుకోం

## టీడీపీ నెల్లూరు నగర అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

నెల్లూరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు నియోజకవర్గ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో నర్తకి సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి.. జోహార్ ఎన్టీఆర్...జోహార్ ఎన్టీఆర్, ఎన్టీఆర్ హెల్త్ యునివర్సటికీ ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన వైద్య విశ్వవిద్యాలయం డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యునివర్సిటీ పేరుమార్చడం ఉన్మాద చర్యగా అభివర్ణించారు. జగన్‌మోహన్ రెడ్డికి అంతప్రేమ ఉంటే రాజమండ్రి జైలుకి...వైఎస్ఆర్ జైలు అని పేరు మార్చుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ దిగజారుడు రాజకీయాలను వైసీపీ మానుకోవాలన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజలకు అత్యంత ప్రమాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు కంచి మల్లికార్జునరెడ్డి, ఒంటేరు



శ్రీనివాసులు, ఉయ్యాల రవీంద్ర, ధర్మవరం గణేష్ కుమార్, బొద్దుకూరు లక్ష్మీ నారాయణ, తిరుపతిరాజు, ఎనికిపాటి చెంగయ్య, కోటపాటి రాజ, పెళ్లూరు రమేష్, కల్వకుంట భాస్కర్, సిద్దకళాచారి, సీమకుర్తి వెంకటేశ్వర్లు , ఏలూరు బాబు , బి.శశిధర్, గజ్జెల నాగర్జున, ఖజానా బ్రహ్మయ్య, ఏకాంబరం, శివప్రసాద్ అద్దంకి చంద్రశేఖర్, చుట్టు ప్రకాష్, ఆనంద్, విరమల్లు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంకబాబును తక్షణమే విడుదలచేయండి

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకష్ డిమాండ్



**అమరావతి:**ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాట్సప్‌లో పోస్ట్ పెట్టారంటూ సీనియర్ పాత్రికేయులు అంకబాబుని సిఐడి అరెస్ట్ చెయ్యడం అన్యాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛని సైతం హరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని ఆయన తీవ్రంగా ఖండించారు. వాట్సప్‌లో వార్త పోస్ట్ చేయడమే తప్పైతే అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఏం శిక్ష వెయ్యాలి? పాత్రికేయులు అంకబాబుని తక్షణమే విడుదల చెయ్యాలని లోకేష్ డిమాండ్ చేశారు.

## అంకబాబుకు ఏంజరిగినా పోలీసులదే బాధ్యత

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య




అమరావతి: సీనియర్ జర్నలిస్ట్ , 73 సంవత్సరాల వయోవృద్ధుడు కొల్లు అంకబాబును సి ఐ డి పోలీసులు దౌర్జన్యంగా అరెస్ట్ చేసి తెలియని ప్రదేశాలకు తరలించడం అన్యాయమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియలో పోస్టు పెట్టాడని అరెస్ట్ చేయడము సుప్రీమ్ కోర్టు ఆదేశాలకు వ్యతిరేకం. వెంటనే అంకబాబును బేషరుతుగా విడుదల చేయాలి. తొందరపడి ఆయనపై బల ప్రయోగంచేయొద్దు, ఆయనకు ఏం జరిగినా సిఐడి పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# నెల్లూరులో కదం తొక్కిన ముస్లిం సోదరులు

### జన సందోహం మధ్యన సాగిన నిరసన ర్యాలీ

### జగన్ వ్యతిరేక నినాదాలతో హోరెత్తిన నెల్లూరు

నెల్లూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను నమ్మించి అధికారం చేపట్టిన జగన్ రెడ్డి పీఠం కదిలిపోయే పరిస్థితి దగ్గర్లోనే ఉందని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేతలు పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మైనారిటీ విభాగ ఆధ్వర్యంలో గురువారం ముస్లింల భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వీఆర్సీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ర్యాలీ ప్రారంభించారు. నిరసన ర్యాలీ విఆర్సి దగ్గర నుంచి గాంధీ బొమ్మ వరకు సాగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు మైనుద్దిన్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడినప్పుడు ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడున్నర సంవత్సరకాలంలో 60 లక్షల మంది ముస్లిం ప్రజానీకాన్ని మభ్యపెడుతూ వచ్చారని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు దుల్హాన్ కింద 50,000 ఇస్తుంటే దానిని లక్ష చేస్తానని చెప్పి హామీ ఇచ్చి మూడున్నర సంవత్సరాలు లేని నిద్ర నటించి, నిబంధనలతో కూడిన దుల్హాన్ పథకాన్ని ప్రకటించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఆడపిల్లలు పెళ్లి చేసుకోవాలంటే చదువుకొని ఉండాలన్న నిబంధనలు పెట్టారని పెళ్లి చేసుకోవాలంటే చదువుతో ఏం పని అని ప్రశ్నించారు. చదువుకోలేని పరిస్థితిలో ఉన్న ఆడబిడ్డల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జగన్మో హన్‌రెడ్డి తన సహచరులకు దగుల్ బాజీ సలహాదారులకు లక్షల జీతాలు ధారపోస్తున్నారని పేద ఆడబిడ్డ వివాహా లకు లక్ష రూపాయలు ఇవ్వడానికి ఎన్నో నిబంధనలు పెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు.



రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి హయత్ బాబా మాట్లాడుతూ... విదేశీ విద్య పథకం గురించి ప్రశ్నిస్తే కేవలం 1500 మంది ముస్లిం విద్యా ర్థులు చదువు కుంటున్నారని, వారికి విదేశీ విద్య అవసరం లేదని అన్నారని, ఆ కొద్దిమందైనా చదువుకోవడం జగన్మోహ న్‌రెడ్డికి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. వైసీపీలో ముస్లింలకు కుర్చీలు ఇచ్చారే కానీ భోజనం పెట్టడం లేదని, బడుగు బలహీన వర్గాలకు భోజనాలు పెట్టాల న్న సంక్షేమ పథకాలు ఇవ్వాలన్న చంద్రబాబు నాయుడుకు ఎవరు సాటి రారని అన్నారు. ముస్లిం జాతి బాగుపడాలంటే వారికి సంక్షేమాలు అందాలంటే రాబోవు ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు.




నగర మైనారిటీ అధ్యక్షులు సాబీర్ ఖాన్ మాట్లాడుతూ.. మూడున్నర సంవత్సరం ముస్లిం ప్రజలను మభ్యపెట్టి నేడు ఎలక్షన్ స్టంట్ లో భాగంగా నియమ నిబంధనలతో కూడిన దుల్హాన్ పథకాన్ని పేరు మార్చి విడుదల చేశారని అన్నారు. ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ అను నాలుగు పిల్లలపై జగన్మోహన్‌రెడ్డి కుర్చీ ఉందని ఆ కూర్చి భూస్థాపితం అయ్యే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. దుల్హాన్‌కు వైయస్సార్ పేరు పెట్టుకునే అర్హత వైసిపి ప్రభుత్వానికి లేదని ముస్లిం మైనారిటీల నిరంతర పోరాటంతో కోర్టు ఆదేశాలతో దుల్హాన్ను ప్రారంభించారని తెలిపారు. వైసీపీలో నాయకులుగా కొనసాగుతున్న ముస్లింలందరూ ముస్లిం జాతి ద్రోహులేనని అందరూ శిక్షార్హులే నని అన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, ఆసిఫ్ పాషా, చిన్న మస్తాన్, ఇమామ్ బాషా, అశ్లాం, జహీర్, సత్తార్, కరిముల్ల, అబ్దుల్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల పాదయాత్రకు మేము సైతం!

### మహాపాదయాత్రలో యుఎస్ఏ ఎన్ఆర్ఐలు

బాపట్ల: అమరావతినే ఏకైక రాజధానిగా ప్రకటించాలంటూ రాజధాని రైతులు చేపట్టిన మహా పాదయాత్ర 2.0 రోజు రోజుకు మహోద్ధృతమ వుతోంది. పాదయాత్ర బాపట్ల జిల్లా నుంచి కృష్ణా జిల్లా లోకి ప్రవేశించింది. పెనుమూడి వారధి పై నుంచి రైతుల పాదయాత్రకు కృష్ణా డెల్టా ప్రజానీ కం ఆత్మీయ స్వాగతం పలికింది. మోపిదేవి సుబ్రహ్మ ణ్యేశ్వరుని చెంత పూజలు చేసిన రైతులు అమరావతి ని ఆశీర్వ దించాలని మొక్కుకున్నారు. కాగా, పాద యాత్రకు అన్నివర్గాల నుంచి మద్దతు లభిస్తోంది. ముఖ్యంగా, దేశ విదేశాల్లోని తెలుగు వారు సైతం, అమరావతి రాజధానికి మద్దతుగా ముందుకు వస్తు న్నారు. రైతులు చేస్తున్న అలుపెరుగని రాజధాని పోరులో.మేము సైతం అంటూ నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాదం కదుపుతున్నారు. వారితో కలిసి, సంఘీభావంగా ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ దమన నీతిని ఈ సందర్భంగా వారు ఎండగడుతు న్నారు. రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు అయినా, రాజధాని లేకపోవడాన్ని తీవ్రస్థాయిలో తప్పుబడుతు న్నారు. ఇక, పెనుమూడి – పులిగడ్డ వారధి మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశించే సమయంలో, రైతులకు జనం అపూర్వ స్వాగతం పలికారు. వారధికి రెండువైపులా అమరావతి రైతు నేతలు ఆకుపచ్చ



జెండాలతో అలంకరించారు. రైతులు ఆకుపచ్చని కండువాలు, టోపీలు, జెండాలతో నడుస్తున్న సమ యంలో, వారధి హరిత వర్ణ శోభతో కళకళలాడింది. డప్పు వాయిద్యాలు, కళాకారుల నృత్యాలు, జనం సందడితో వారధిపై కోలాహలం నెలకొంది.మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ వారధిపై స్వాగతం పలికి రైతులను ఆహ్వా నించారు. జనం రద్దీ ఎక్కువగా ఉండటం, మోపిదేవి నుంచి ప్రజలు తరలిరావడంతో, జనసందోహం నడు మ యాత్ర నెమ్మదిగా సాగింది. మోపిదేవిలో భోజన విరామం తీసుకున్న రైతులు, అనంతరం సుబ్రహ్మణ్యే శ్వరుని ఆలయంలో పూజలు చేశారు. పెదప్రోలు, కప్తానుపాలెం, కాసానగరం మీదుగా చల్లపల్లి చేరుకుని రాత్రికి అక్కడే బస చేశారు.

### ఎన్నారైల మద్దతు ఇదీ!

రైతుల పాదయాత్రకు అమెరికాలో స్థిరపడిన తెలుగు వారు మద్దతు తెలుపుతున్నారు. ప్రత్యేకంగా అమెరికా నుంచి వచ్చి మరీ రైతులు చేస్తున్న మహాపాదయాత్ర 2.0కు వారు సంఘీభావం తెలిపి పాదయాత్రలో అడుగులు కలిపారు. వీరిలో జానకిరామ్ బోగినేని వాషింగ్టన్ డీసీ నుంచి రాగా, శ్రీనివాస్ వల్లూరుపల్లి బే ఏరియా నుంచి వచ్చి రైతులతో కలిసి ముందుకు సాగారు. రాష్ట్రానికి రాజధాని లేకపోవడం దారుణమని, ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. రైతులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మచిలీపట్నంలో మహాపాదయాత్రకు ఘనస్వాగతం

### న్యాయస్థానాల్లో జగన్‌కు ఎదురుదెబ్బ ఖాయం

### అమరావతి జెఎసి నేతలు శివారెడ్డి, తిరుపతిరావు

మచిలీపట్నం: అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలని కోరుతూ రైతులు చేపట్టిన మహా పాదయాత్ర 2.%వా% 11రోజైన గురువారం మచిలీపట్నంలో అట్టహాసంగా కొనసాగించారు. మాజీమంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో అమరావతి రైతులకు ఘనస్వాగతం పలికారు. నగరవీధుల్లో పూలుచల్లుతూ, బాణసంచా కాలుస్తూ పాదయాత్ర చేస్తున్న రైతులను ఆహ్వానించారు. గురువారం నాడు అమరావతి జెఎసి నేతలు శివారెడ్డి, గద్దే తిరుపతిరావు



విలేకరులతో మాట్లాడుతూ... 11వరోజు చిన్నాపురం నుంచి మచిలీపట్నం వరకు ఈరోజు యాత్ర సాగిందని, అన్ని ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు మాకు సంఘీభావం తెలిపారన్నారు. సిఆర్డిఎ బిల్లులో నిన్న జగన్ ప్రభుత్వం ఒక సవరణ చేశారు. రాజధాని ప్రాంతంలో ఎవరికైనా భూమి కేటాయించ వచ్చని నిర్ణయం తీసుకోవడం సరికాదు. గతంలో ఒకసారి కోర్టు మొట్టికాయలు కూడా వేసింది.జగన్ తీసుకున్న నిర్ణయాలుపై కోర్టులు కూడా తప్పు బట్టాయి.

వంద నిర్ణయాలపై జగన్‌కు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కోర్టుతో అక్షింతలు వేయించుకున్నా జగన్ లో మార్పు రావడం లేదు. అమరావతి మాస్టర్ ప్లాన్ ను మార్చే హక్కు ఈ ప్రభుత్వానికి లేదు. న్యాయ స్థానం, రాజ్యాంగం అన్నా జగన్‌కు గౌరవం లేదు. అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వాలని చెప్పింది. ఇంతవరకు వారికే ఇళు ఇవ్వలేక పోయారు.ఇప్పుడు కొత్తగా సెంట్ స్థలం ఇచ్చేలా చట్టం మార్చారు. అమ రావతిని నాశనమ చేయడా నికి చేసే కుట్రలో భాగమేనన్నా రు. మరోసారి న్యాయస్థానంలో జగన్‌కు ఎదురు దెబ్బ ఖాయమని శివారెడ్డి, తిరుపతిరావు పేర్కొన్నారు.



### అమరావతి మహాపాదయాత్ర 12వరోజు సాగేదిలా!

అమరావతి మహా పాదయాత్ర 12వరోజు రూట్ మ్యాప్ ఇలా ఉంది. శుక్రవారం ఉదయం 08:30 గంటలకు మచిలీపట్నం హర్ష కాలేజి నుంచి యాత్ర ప్రారంభమై మధ్యాహ్నానికి వడ్లమన్నాడు చేరుతుంది. భోజన విరామానంతరం అక్కడనుంచి బయలుదేరి కొతవరం చేరుకుంటుంది. 12వరోజు 15కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగుతుంది.



# జాతీయం
NATIONAL NEWS

# పీఎఫ్ఐకి చెందిన 100 మంది అరెస్టు

**ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు వెల్లడి • కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో నేతలకు నోటీసులు**



**న్యూఢిల్లీ:** జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ), ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు గురువారం వివిధ రాష్ట్రాలలో జరిపిన దాడుల్లో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పీఎఫ్ఐ) రాజకీయ పార్టీకి చెందిన వంద మందిని వివిధ నేరాల కింద అరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 200 ప్రాంతాలలో పీఎఫ్ఐ కార్యాలయాలపైన, కార్యకర్తల ఇళ్లపైన ఎన్ఐఏ ఏక కాలంలో దాడులు చేసింది. పీఎఫ్ఐకి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయని తాజా దాడుల్లో వెల్లడైంది. దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు తోపాటు ఇతర రాష్ట్రాల్లో ఏకకాలంలో పలుచోట్ల ఎన్ఐఏ, ఈడీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేసి సోదాలు చేశారు. ఉగ్రవాద సంస్థలకు నిధులు ఇవ్వడం, శిక్షణా శిబిరాలు నిర్వహణ, ప్రజలను ఉగ్రవాద సంస్థల్లో చేర్పించడం వంటి చర్యలకు పీఎఫ్ఐ పాల్పడుతున్నట్లు ఎన్ఐఏ అధికారుల దర్యాప్తులో తెలిసింది. ఈ దాడుల్లో అనేక విషయాలు వెలుగుచూశాయి.

**కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో పీఎఫ్ఐ నేతలకు నోటీసులు**

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో పీఎఫ్ఐ నేతలకు ఎన్ఐఏ నోటీసులు జారీ చేసి, వారి అక్రమ కార్యకలాపాలపై దర్యాప్తు సాగిస్తోంది. కేరళలోని మళప్పురం జిల్లా మంజేరిలోని పీఎఫ్ఐ పార్టీ ఛైర్మన్ ఒమా సలాం ఇంటితో సహా పలువురు ఆ పార్టీ కార్యకర్తల ఇళ్లలో సోదాలు చేశారు. సోదాల సందర్భంగా పీఎఫ్ఐ కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేశారు. ఎన్ఐఏ, ఈడీ అధికారులు రాష్ట్రంలోని 50 ప్రాంతాల్లో తమ పార్టీ నేతల ఇళ్లపై దాడులు చేశారని ఆ పార్టీ కేరళ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ చెప్పారు.



కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు

## నోటిఫికేషన్ విడుదల

### పోటీలో ముగ్గురు ?

### తటస్థంగా సోనియా గాంధీ

**న్యూఢిల్లీ:** ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల నోటిఫికేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల అథారిటీ గురువారం విడుదల చేసింది. నామినేషన్లకు చివరి తేదీ ఈ నెల 30. అక్టోబరు 1న నామినేషన్ పత్రాలను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అక్టోబర్ 8. ఓటింగ్ అక్టోబరు 17న జరుగుతుంది. ఫలితాలు అక్టోబరు 19న వెలువడతాయి.

పార్టీ అధ్యక్ష పదవి పట్ల సోనియా, రాహుల్‌లు ఆసక్తి చూపకపోవడంతో ఎన్నిక అనివార్యమైంది. ఈ పదవి కోసం ఎవరెవరు పోటీ పడతారనే దానిపై స్పష్టత లేదు. ప్రస్తుతానికి ముగ్గురు పోటీ పడనున్నట్లు తెలుస్తోంది. రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తారని చాలా కాలం నుంచి ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ కూడా పోటీ చేస్తారన్న ఊహాగానాలు వెల్లువెత్తాయి.



అధ్యక్ష బరిలో ఎవరు నిల్చున్నా తాను మాత్రం వ్యక్తిగతంగా ఎవరికీ మద్దతు ప్రకటించకుండా తటస్థంగా ఉంటానని సోనియా గాంధీ ప్రకటించారు.

# ప్రత్యేక హెూదా ఇస్తారా? ఇవ్వరా?

**అమిత్‌షాని ప్రశ్నించిన తేజస్వీయాదవ్**



పాట్నా: బిహార్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెూదా ఇస్తుందా? ఇవ్వదా? అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ఆర్జేడీ నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. ఆయన గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. అమిత్ షా శుక్రవారం బిహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటన ఉద్దేశం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. హిందువులను రెచ్చగొట్టడానికి, ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడటానికి వస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. అమిత్ షా పూర్నియాలో బహిరంగ సభలో మాట్లాడతారు. బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో కూడా మాట్లాడతారు.



2024 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 40 లోక్‌సభ స్థానాల్లో 35 స్థానాలను గెలుచుకోవాలన్న లక్ష్యంతో బీజేపీ ఉంది. "అమిత్ షా వచ్చి, ఆటవిక రాజ్యం ఉందంటారు, ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడతారు, హిందువులను రెచ్చగొడతారు. బీజేపీ వారు చేసేది అదే" అన్నారు.




# మళ్లీ యుద్ధప్రయత్నాలను ప్రారంభించిన రష్యా



మాస్కో: ఉక్రేనియన్ దళాలు ఈశాన్య ఖార్కివ్ ప్రాంతంలోని చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో మాస్కో మరోమారు ఉక్రయిన్‌పై విరుచుకుపడేందుకు సిద్ధమవుతోంది. ఉక్రెయిన్‌లో యుద్ధ ప్రయత్నాల్లో భాగంగా మాస్కో తన ట్రూప్ కాల్-అప్‌ను గురువారం ప్రారంభించింది. ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ బుధవారం రిజర్వ్ సేనలను సమీకరించాలని ఆదేశించినప్పటి నుండి దేశవ్యాప్తంగా వందలాది మంది రష్యన్ పౌరులు సైనిక సమన్‌లకు ప్రతిస్పందిస్తున్నట్లు రష్యన్ మిలటరీ వర్గాలు తెలిపాయి.

క్రైవ్, దాని మిత్రదేశాలచే చట్టవిరుద్ధమైన భూ ఆక్రమణ అని పిలువబడే ప్రజాభిప్రాయ సేకరణలో రష్యాలో భాగం కావాలో, లేదో అనేదానిపై ఉక్రెయిన్‌లోని మాస్కో ఆధీనంలో ఉన్న ప్రాంతాలు రాబోయే రోజుల్లో ఓటు వేయబోతున్నారు. పుతిన్ పిలుపు ఇచ్చిన 24 గంటల్లో కనీసం 10,000 మంది ప్రజలు పోరాడటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని రష్యన్ మిలిటరీ గురువారం తెలిపింది.

## యుద్ధానికి వెళ్లడం ఇష్టంలేదు!

రష్యన్ యుద్ధసైన్యం నుంచి బయటకువచ్చిన ఆర్మేనియాకు చెందిన డిమిత్రీ ఎఎఫ్ పి వార్తాసంస్థతో మాట్లాడుతూ... "నాకు యుద్ధానికి వెళ్లడం ఇష్టం లేదు, ఈ అర్థంలేని యుద్ధంలో నేను చనిపోవాలను కోలేదు. ఇది సోదరుల యుద్ధం." అని అన్నారు.

ఐక్యరాజ్యసమితి ఉక్రెయిన్‌లో జరిగిన దుర్వినియోగాలను జాబితా భద్రతా మండలి సెషన్‌లో పరిగణనలోకి తీసుకోవాలని యుఎస్ స్టేట్ సెక్రటరీ ఆంటోనీ బ్లింకెన్ గురువారం డిమాండ్ చేశారు. ఇదిలావుండగా మాస్కో దళాలచే నియంత్రించబడే ఉక్రేనియన్ ప్రాంతాలలో క్రెమ్లిన్-వ్యవస్థాపించిన అధికారులు ఈ వారంలో విలీన ఎన్నికలతో ముందుకు సాగాలని గురువారం ప్రతిజ్ఞ చేయడంతో దౌత్య వేదికపై ఘర్షణ చెలరేగింది. ఉక్రెయిన్‌లోని నాలుగు రష్యా-ఆక్రమిత ప్రాంతాలు తూర్పున డోనెట్స్క్, లుగాన్స్క్, దక్షిణాన ఖెర్సన్, జపోరిజ్జియాలలో శుక్రవారం నుండి ఐదు రోజుల పాటు ఓట్లను నిర్వహిస్తామని ప్రకటించాయి. ఉక్రెయిన్‌లోని తన ప్రాక్సీ అధికారులు ఓట్లను ప్రకటించిన తర్వాత రష్యా యుద్ధ ప్రయత్నాలను బలోపేతం చేయడానికి దాదాపు 300,000 మంది రిజర్వ్‌లను పిలుస్తుందని పుతిన్ ప్రకటించాడు.

# సేవా దురంధరుడు జాస్తి రత్తయ్య ఇకలేరు!

- 1954లోనే ఓడలో అమెరికాకు రాక
- అయినా తెలుగు నేలను మరవని నైజం
- నివాళులర్పించిన బే ఏరియా నాయకులు
- యుఎస్‌ఎ కోఆర్డినేటర్ కోమటి జయరాం సంతాపం



కాలిఫోర్నియా (యుఎస్ఎ): అగ్రరాజ్యం అమెరికా కు 68 ఏళ్ల క్రితం ఓడల్లో పయనించి వెళ్లి మన తెలుగు ఉన్నతిని సమున్నత స్థాయికి చేర్చిన తెలుగు తేజం జాస్తి రత్తయ్య గురువారం కన్నుమూశారు. 94 ఏళ్ల వయసులో ఆయన న్యుమోనియా సమస్యతో అమెరికాలోని ఓ ఆసుపత్రిలో చేరి తుదిశ్వాస విడిచారు. సుదీర్ఘ కాలంగా అమెరికాతో ఆయన అనుబంధం ఏర్పరుచుకున్నారు. తెలుగు వారు ఎక్కడ ఉన్నా కలిసి మెలిసి ఉండాలని స్వప్నించిన రతయ్య జాస్తి సతీమణి 20 ఏళ్ల కిందటే కన్ను మూశారు. ప్రస్తుతం ఆయన ఒంటరిగానే ఉంటున్నారు. రెండు రోజుల కిందట అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఆయన పరిస్థితి విషమించి పరమపదించినట్టు కాలిఫోర్నియాలోని బే ఏరియా తెలుగు సంఘాల నాయకులు తెలిపారు.

## బోడపాడు నుంచి బే ఏరియా దాకా

జాస్తి రత్తయ్య ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న బోడపాడు గ్రామానికి చెందిన వారు. 1928లో జన్మించిన ఆయన అప్పట్లోనే ఉన్నత విద్యను అభ్యసించారు. మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీలో ఇంజనీరింగ్ చేసిన ఆయన బెంగళూరులోని ఐఐఎస్‌సీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం పీహెచ్‌డీ కోసం అగ్రరాజ్యం బాటపట్టారు. మిన్నెసోటా యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ చేశారు. అనంతరం కాలిఫోర్నియాలోని-లాక్‌హీడ్ మార్టిన్‌లో ఇంజనీరుగా ఉన్నతస్థాయిలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారు. అయితే ఇక్కడ ఆసక్తికర విషయం ఏంటంటే 1954లో ఆయన అమెరికాకు ఓడలో ప్రయాణించి వెళ్లారు. అలా ఓడలో ప్రయాణించిన వెళ్లిన తొలి తరం తెలుగు వారు కూడా ఆయనే. సుమారు 38 రోజుల పాటు ఇలా ప్రయాణించాల్సి వచ్చేది.

## తెలుగంటే ప్రాణం!!

తెలుగు వారంతా ఐక్యంగా ఉండాలని రత్తయ్య జాస్తి తపించారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రం ఉమ్మడిగా ఉండాలని, తెలుగు వారు కలిసి ఉండాలని భావించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌తోనూ అవినాభావ సంబంధా లు ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి ఐక్యతకోసం ఆయన కలలుగన్నారు. ఇటీవల భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రిటైరైన జస్టిస్ ఎన్వీరమణ విధుల్లో ఉన్నప్పుడు అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో వయోవృద్ధులు అయినప్పటికీ కూడా ఓపిక చేసుకుని మరీ వచ్చి జస్టిస్ ఎన్ వీ రమణను పలకరించారు. టెక్సాస్‌లోని సాన్ ఆంటోనియో కి 91 ఏళ్ల వయస్సులో ప్రయాణించి, తన గ్రామానికి చెందిన నూతన దంపతులని ఆశీర్వదించారు. ఇలాంటి ఘటనలు జాస్తి రత్తయ్యకు తెలుగు వారిపట్ల, స్వగ్రామంపై ఆత్మీయతను ప్రస్ఫుటీకరించేలా చేస్తాయనడంలో సందేహం లేదు.

## గుప్త దానాలు!!

వైద్య రంగానికి ఆయన ఇతోధికంగా అనేక సాయాలు అందించారు. మూడో కంటికి తెలియకుండా అనేక గుప్తదానాలు చేశారు. అప్పట్లోనే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దాదాపు కోటి రూపాయల వరకు ఆర్థిక సాయం అందించారు. అంతేకాకుండా ఒక బ్లాక్‌ను సైతం నిర్మించి రోగులకు సాయపడాలనే అత్యున్న ఆశయాన్ని నెరవేర్చుకున్నారు.

## అమెరికా గొప్ప వ్యక్తిని కోల్పోయింది!

బే ఏరియా కమ్యూనిటీ నాయకుడు జయరాం కోమటి మాట్లాడుతూ జాస్తి రత్తయ్య మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. 40 ఏళ్లుగా ఆయనతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని పేర్కొన్నారు. రత్తయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్టు తెలిపారు.

రత్తయ్య జాస్తికి అత్యంత ఆప్తులు ప్రొఫెసర్ ఆంజనేయులు కొత్తపల్లి, డాక్టర్ హనిమిరెడ్డి లక్కిరెడ్డి కుటుంబం, డాక్టర్ పేరయ్య సుందనగుంట, భగత్ సింగ్ యలమంచిలి, జోషి అన్నే, భోగేశ్వర రావు దయనేని తదితరులు ఓ పెద్ద దిక్కుని కోల్పోయామని ఆవేదన చెందారు. రత్తయ్య మరణం పట్ల కాలిఫోర్నియాలోని బే ఏరియా కమ్యూనిటీ నాయకులు, స్థానిక తెలుగు సంఘాలు, బాటా మరియు తానా కార్య వర్గాలు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డి జాబ్ ఎక్కడ?

**• రాజమండ్రిలో తెలుగుయువత ఆధ్వర్యంలో హోరెత్తిన నిరసన**



**రాజమండ్రి:** జాబ్ ఎక్కడ జగన్?.. అంటూ గురువారం తెలుగుయువత ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలిస్తానంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువతను నమ్మించి జాబ్ లెస్ కేలండర్‌తో వంచించారని తెలుగుయువత నేతలు మండిపడ్డారు. రాజమండ్రిలోని కోటిపల్లి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్దనుండి పుష్కర ఘాట్ వద్దన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీట్ బ్యూరో సభ్యులు శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి శాసన సభ్యురాలు ఆదిరెడ్డి భవాని, రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవహర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమల్లి రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, గోపాలపురం నియోజవర్గం ఇన్‌చార్జ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను జగన్‌రెడ్డి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకురావాలని, ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయో పరిమితిని 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల జాభితాను సేకరించి.. వారికి నెలకు రూ.2 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర కార్పొరేషన్‌ల ద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి పథకాలు చేపట్టాలి. రాజన్న రాజ్యం తెస్తానని మాయ మాటలతో పూట గడుపుతున్నాడు సీఎం జగన్. రాష్ట్రంలో చాలా ఖాళీలు ఉన్నయి. వాటన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాగ్రహ దీక్ష



**పల్నాడు:** తెలుగుదేశం పార్టీ టి.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఏంజల్ టాకీస్ వద్ద గురువారం విద్యా ఆగ్రహ దీక్షను నిరర్వహించారు. దీక్షా కార్యక్రమంలో టి.ఎస్.ఎస్.ఎఫ్ విద్యార్థి నాయకులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునీల్, పార్టీ నాయకులు దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ జివో నెంబర్ 77ను రద్దు చేసి పిజి విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపజేయాలని, ఎయిడెడ్ విద్యా వ్యవస్థను పునరుద్ధరించి పేదలకు ఉచిత విద్యను అందించాలన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి విద్యా దీవెన, వసతి దీవెన,అమ్మఒడి పూర్తిస్థాయిలో అందించాలన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ మాట్లాడుతూ పాఠశాలల విలీన ప్రక్రియకు సంబంధించిన జీవోలు 84,85,117.128 తక్షణమే రద్దు చేయాలని, సంక్షేమ హాస్టల్స్ నాణ్యమైన మెనూ అమలుతో పాటు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్నారు. విద్యార్థులందరికి పాఠ్య పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి విద్యా కానుక,యూనిఫాంలను పూర్తిస్థాయిలో అందించాలన్నారు. మెగా డిఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉల్లి రైతుల్ని ఆదుకోవాలి

**• రైతుల్ని పరామర్శించిన కే.ఈ శ్యామ్‌బాబు**



**కర్నూలు:** రైతులకు ఏ కష్టం రానీయమని, ప్రతి పంటకు మద్దతు ధర అందిస్తామని, ఇందు కోసం రూ.3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశామని ప్రకటించిన సీఎం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం ఉల్లి రైతుల కష్టాలను పట్టించుకోక పోవడం దారుణమని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కె.ఈ శ్యామ్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌కు రైతుల కష్టాలు కనిపించడం లేదా అని శ్యాంబాబు అన్నారు. ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక పొలాలు దున్నేస్తున్న రైతుల కష్టాలను తెలుసుకునేందుకు పత్తికొండ మండలంలోని పందికోన గ్రామంలో ఉల్లి రైతుల పొలాలను పరిశీలించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నరు. ఉల్లి, టమోటా, మిరప పంటలు సాగు చేసిన రైతులు కడవల సుధాకర్, సుంకన్న, రామాంజనేయులు కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కే.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. ఉల్లి పంట సాగు కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న రైతులకు వెంటనే మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకుగాను ధరల స్థిరీకరణ కోసం రూ.3 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఉల్లి రైతుల పెట్టుబడులు రూ.లక్షల్లో ఉంటే పండిన పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని రోడ్డు పాలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు జరిగిన మేలు ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉల్లి, మిరప, టమోటాతోపాటు ఇతర పంటలకు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామానాయుడు, పక్కీరప్ప, కాశిం, గ్రామ సర్పంచ్ సలహాదారుడు చెన్నం నాయుడు, వార్డు మెంబర్లు, విద్యకమిటీ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో జీవో కాపీల దగ్ధం



**సూళ్లూరుపేట:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద నెలవల సుబ్రహ్మణ్యం శ్రేణులతో కలిసి దగ్ధం చేశారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్షణం బకాయిలు చెల్లించాలి : హరిప్రసాద్ డిమాండ్

● కడపలో టీడీపీ నేతల ఆందోళన



**కడప:** రాష్ట్ర ప్రభుత్వం దివాళా తీసింది అనేందుకు కడప పాత బస్టాండ్ మూసివేతనే నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ ధ్వజమెత్తారు. నగరంలోని పాత బస్టాండ్‌కు మున్సిపాలిటీకి ఉన్న రూ. 2కోట్ల 30 లక్షలు చెల్లించనందుకు మున్సిపల్ అధికారులు బస్టాండ్‌లోకి బస్సులు వెళ్ళకుండా నిలువరించారు. బస్టాండ్‌లోకి బస్సుల రాకపోకలు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిపిఎం, సీపీఐ, టిడిపి నేతలు పాత బస్టాండ్ వద్ద బస్సులను అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్భుతంగా ఉందని పేర్కొంటున్నారని ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఆర్థిక పరిస్థితి బాగుంటే బకాయిలు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో సుదూర, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న పాత బస్టాండ్‌ను బకాయిల కోసం మూసివేయడం జిల్లా ప్రజలకు సిగ్గుగా ఉందన్నారు. తక్షణం ఆర్టీసీ బకాయిలు చెల్లించి బస్సులను బస్టాండ్‌లోకి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, పార్లమెంట్ కార్యదర్శి కొమ్మలపాటి సురేష్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంపీ సురేష్, అమీర్‌లు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పు జగన్ కుటిలబుద్ధికి నిదర్శనం

● ప్రొద్దుటూరులో టీడీపీ నేతల నిరసన

**ప్రొద్దుటూరు:** ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పు.. సీఎం జగన్ కుటిలబుద్ధికి నిదర్శనమని ప్రొద్దుటూరులో టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య రంగానికి ఎంతో సేవ చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు వల్లెవేసిన ముఖ్యమంత్రి.. కనీసం ఆసుపత్రుల నిర్వహణకు నిధులు కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. 17 వైద్య కళాశాలలు కడుతున్నామన్న జగన్.. ఒక్కదానికైనా ఇటుక రాయి వేశారా అని ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో ఎన్ని వైద్య కళాశాలలు ఉన్నాయో కూడా జగన్‌కు తెలియదని ఎద్దేవా చేశారు. అంబులెన్సుల కొనుగోళ్లలోనూ అవినీతికి పాల్పడ్డారని



ఆక్షేపించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. మహనీయుల పేర్లను మార్చడం దారుణమని శ్రేణులు మండిపడ్డారు.

# నరసన్నపేటలో వర్సిటీ పేరు మార్పు జీవోలు దగ్ధం



**నరసన్నపేట:** ఎన్టీఆర్ పేరుతో ఉన్న హెల్త్ యూనివర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం దారుణమని నరసన్నపేటలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో కాపీలను దగద్ధం చేశారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెల్త్ యూనివర్సిటీని స్థాపించి దేశంలోనే రాష్ట్రానికి ఎన్టీఆర్ కీర్తి తీసుకువచ్చారని, అటువంటి నేత పేరు మార్చడం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శమని పేర్కొన్నారు.

# టెక్కలిలో ప్రభుత్వ జీవోలు దగ్ధం

**టెక్కలి:** టెక్కలిలో ఎన్టీఆర్ హెల్త్‌యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని టెక్కలిలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. పరిపాల చేతగానీ వాడికి రాష్ట్రాన్ని అప్పగిస్తే ఏవిధంగా నాశనమౌతుందో ప్రస్తుతం చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, కోల లవ కుమార్, మట్ట పురుషోత్తం, మామిడి రాము, పోలా షణ్ముఖరావు, గండి చంద్ర రెడ్డి బసవల్ల అప్పలస్వామి, రొయ్య ప్రీతీష్,



దల్లి ప్రసాద్ రెడ్డి, సూడిముడి కిరణ్, ప్రఫుల్ల, మల్లిపెద్ది మధు, వినోద్ కుమార్ ఆదినారాయణ, అభిలాష్, గండేటి భీమారావు, సాయి తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ అధికారంలోకి వస్తే వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడుతాం

:పెనమలూరులో టీడీపీ శ్రేణుల నిరసన



**పెనమలూరు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. పెనమలూరులోని కూడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి.. అనంతరం పట్టణ పురవీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అరాచకం రాజ్యమేలుతుందని మండిపడ్డారు. ఇష్టారాజ్య నిర్ణయాలతో ప్రజాగ్రహానికి గురై త్వరలోనే వైకాపా ప్రభుత్వం కనుమరుగవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి ఆ మహనీయుని పేరు యూనివర్సిటీకి పెడతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి : బీకే పార్థసారథి



**హిందూపురం:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడం వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ చర్య అని హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరంట్ల పట్టణంలో టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుని వైఎస్‌ఆర్‌గా మార్చుతూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి బిల్లు ప్రవేశపెట్టడాన్ని వారు ఖండించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎన్టీఆర్ విశ్వవిద్యాలయంకు వైయస్ ఆర్ పేరు పెట్టడం దారుణమని, అన్యాయమన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే కొత్తగా యూనివర్సిటీలు, మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి వాటికి వైఎస్‌ఆర్ పేరు పెట్టుకుంటే మంచిదని, అలా కాకుండా ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డగా చెప్పుకోవడం సిగ్గుచేటున్నారు. జగన్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని వర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదకూరపాడులో టీడీపీ శ్రేణుల ఆందోళన



**పెదకూరపాడు:** ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్చి వైఎస్ఆర్ పెట్టడాన్ని నిరసిస్తూ పెదకూరపాడు మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు అమరావతి మండల నేతలు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయంతో ఏమాత్రం సంబంధం లేని వైఎస్ పేరు ఎలా పెడతారని మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను శ్రేణులు దగ్ధం చేశారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్సిటీ పేరు మార్పుపై రైల్వేకోడూరులో తీవ్ర ఉద్రిక్తత

● నిరసన వ్యక్తం చేసిన కస్తూరి విశ్వనాథనాయుడు అరెస్టు



**రైల్వేకోడూరు:** ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్చడంపై అముదాలవలసలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. పేరు మార్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళు లర్పించారు. ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. టీడీపీ శ్రేణుల నిరసనను స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలకు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కస్తూరి విశ్వనాథనాయుడిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. దీనిపై కార్యకర్తలు మండిపడ్డారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం తగదన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గం : గాలిభానుప్రకాష్

● నగరిలో టీడీపీ నేతల నిరసన ర్యాలీ



**నగరి:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ చర్య అని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుని వైఎస్ఆర్‌గా మార్చుతూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి బిల్లు ప్రవేశపెట్టడంపై టీడీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నగరి నియోజకవర్గం కేంద్రం టవర్ క్లాక్ వద్ద చేపట్టిన ధర్నాలో పలువురు టీడీపీ నేతలు, శ్రేణులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించి ఈ యూనివర్సిటీ దేశంలోనే ప్రత్యేక స్థానం సొంతం చేసుకుందని గాలి భానుప్రకాష్ వ్యాఖ్యానించారు. టీడీపీపై వ్యతిరేకతతోనే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు అభిమాన నేత ఎన్టీఆర్ పేరును తొలగించడం దారుణమన్నారు. వైసీపీ రాక్షస పాలనకు ఇదో ఉదాహరణమన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమని, వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలి : సప్తగిరి ప్రసాద్



**పూతలపట్టు:** ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం పేరు మార్చడాన్ని నిరసిస్తూ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం పాలాలకూరు గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

## వర్సిటీ పేరు మార్పు దుర్మార్గం : దేవగుడి భూపేష్‌రెడ్డి



**జమ్మలమడుగు:** ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీకి పేరు మార్చి వైఎస్ఆర్ అని పెట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జమ్మల మడుగు టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎర్రగుంట్ల పట్టణంలో టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా పేరు కొనసాగించాలని నాలుగు రోడ్ల కూడలిలో అల్లసాని పెద్దన్న, ఎన్టీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తుగ్లక్ పరిపాలన నడుస్తుంది

● ఆముదాలవలసలో టీడీపీ శ్రేణుల ఆందోళన



**ఆముదాలవలస:** ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్చడంపై అముదాలవలసలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. పేరు మార్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. మహనీయుల పేర్లను మార్చడం దారుణమని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహనీయులు పేర్లు మార్చిన సంస్కృతి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎన్టీఆర్ పేరు పెట్టి తీరుతామని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని.. దీన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

## పేరు తొలగింపు జగన్ ప్రభుత్వ దివాళాకోరుతనం

● చంద్రగిరిలో పులివర్తి నాని ఆధ్వర్యంలో నిరసన



**చంద్రగిరి:** హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించడంపై చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు జగన్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమని టీడీపీ సీనియర్ నేత పులివర్తి నాని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. వైద్య విద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1986లో ఈ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారని చెప్పారు. ఎన్టీఆర్ మరణానంతరం ఆయన జ్ఞాపకార్థం 1998లో తమ ప్రభుత్వం హయాంలో ఈ సంస్థకు ఎన్టీఆర్ పేరు పెట్టామని గుర్తుచేశారు. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చాలని వైఎస్ఆర్‌తో సహా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి ఆలోచన చెయ్యలేదన్నారు. 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్సార్ పేరు పెట్టడం అర్థరహితమన్నారు. మూడున్నరేళ్లలో కొత్తగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేని జగన్ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చుతోందని మండిపడ్డారు.

## జగ్గయ్యపేటలో కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు



**జగ్గయ్యపేట:** వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని నిరసిస్తూ టీడీపీ శ్రేణులు జగ్గయ్యపేటలో కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళు లర్పించారు. అవినీతి, అక్రమ పరిపాలన చూడలేనని టీడీపీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో వచ్చేంత వరకు కార్యకర్తలు విశ్రమించకుండా పనిచేయాలన్నారు. ఎన్టీఆర్ పేరు మార్పుపై ఆయన ఆత్మ శోభిస్తుందన్నారు. ఎన్టీఆర్ పేరు మార్పును నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ శ్రీరామ్ సాయిప్రసాద్, విజయవాడ పార్లమెంటరీ తెలుగురైతు ప్రధాన కార్యదర్శి గద్దం ఏసుబాబు, సర్పంచ్ లక్ష్మీ బాలాజీ నాయక్, మాజీ సర్పంచులు పొట్ట పొంగు బాబురావు, శీలం లక్ష్మయ్య, తిరుపారావ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సోమ్లా నాయక్, గూగుల్ చిన్న, నారాయణ, రవి, శ్రీను, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పేరు మార్పుపై పలమనేరులో నిరసన

● టీడీపీ నేతల ఆందోళన



**పలమనేరు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ పలమనేరులో టీడీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. ఎన్టీఆర్ నిర్మించిన వర్సిటీకి వైఎస్ఆర్ పేరును ఎలా పెడతారని ప్రశ్నించారు. దేశంలోనే మొట్టమొదటి వైద్య విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయమని, ఎన్టీఆర్ ప్రత్యేకంగా వైద్య విశ్వ విద్యాలయం ఏర్పాటు చేశాకే దేశంలోని మిగతా రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ బాటలో నడిచి హెల్త్ యూనివర్సిటీలు ప్రారంభించాయని తెలిపారు. ఎన్టీఆర్ మరణించిన తర్వాత ఆ వర్సిటీకి ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా పేరు పెట్టడం జరిగిందని ఆతర్వాత వైస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నా ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగానే కొనసాగించారన్నారు. ఇంత ఘన చరిత్ర ఉన్న వర్సిటీకి మారిస్తే వైస్సార్ ఆత్మ క్షోభిస్తుందన్నారు. జగన్ నీచ రాజకీయాలు చేయడం సిగ్గు చేటన్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగానే కొనసాగించాలని హితవుపలికారు.

## జగన్‌రెడ్డికి చేతనైతే కొత్త ప్రాజెక్టులు తీసుకురావాలి



**తంబళ్లపల్లి:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పార్టీ ఇన్‌ఛార్జ్ శంకర యాదవ్ ఆదేశాల మేరకు మొలకలచెరువు మండల కేంద్రంలో మండల కన్వీనర్ పాలగిరి సిద్దాన్న ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డికి చేతనైతే కొత్తగా ఒక ప్రాజెక్టు కట్టి దానికి తన తండ్రి పేరు పెట్టుకుంటే మంచిదన్నారు. ఏళ్లకు పైబడి ఉన్న పేర్లను మార్చుతూ జగన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు సి.కేశవ, పార్లమెంట్ ప్రతినిధి మహేష్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు రామాంజులు, మాజీ గ్రామ కమిటీ కట్టహరి, ఎస్సీ ఉపాధ్యక్షులు రంగాల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, టైలర్ రెడ్డప్ప, కే నాగమల్లప్ప, రమణమూర్తి, నారాయణస్వామి నాయుడు, గుడ్డు మారి రవి, సోము, నాగేంద్ర, గంగాదేవి, రేఖ, గౌతమ్, ప్రసాదు, సీనా, గంగాద్రి, సైపుల్ల, బాదుల్లా, రవి కిరణ్, ఆదెప్ప, రెడ్డి, ఆదినారాయణ, మధు, అందగాడు, మోహన, సిన, కుళ్లాయప్ప, గోవిందు, మధు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం దుర్మార్గపు చర్యలు మానుకోవాలి

● శ్రీకాకుళంలో జీవో కాపీలను దగ్ధం చేసిన గుండ లక్ష్మీదేవి



**శ్రీకాకుళం:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ చర్య అని శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుని వైఎస్ఆర్‌గా మార్చుతూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి బిల్లు ప్రవేశపెట్టడంపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చయడంతో పాటు జీవో కాపీలను దగ్ధం చేశారు. ఎన్టీఆర్ ప్రారంభించి ఈ యూనివర్సిటీ దేశంలోనే ప్రత్యేక స్థానం సొంతం చేసుకుందన్నారు. కేవలం టీడీపీపై వ్యతిరేకతతోనే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు అభిమాన నేత ఎన్టీఆర్ పేరును తొలగించడం దారుణమన్నారు. వైసీపీ రాక్షస పాలనకు ఇదో ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## చేతనైతే కొత్త యూనివర్సిటీలు తెచ్చి మీ నాన్న పేరు పెట్టుకో : జితేంద్రగౌడ్



**గుంతకల్లు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ చర్య అని గుంతకల్లు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలో టీడీపీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఖండిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జితేంద్రగౌడ్ మాట్లాడుతూ... 1986లో ఎన్టీఆర్ ఈ హెల్త్ విశ్వవిద్యాలయం నిర్మించారని, దానికి నాడు చంద్రబాబు ఎన్టీఆర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్క అభివృద్ధి కార్యక్రమయం చేయకపోగా ఏప్పుడో కట్టిన వర్సిటీకి ఆయన తండ్రి పేరు పెట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి కొత్తగా యూనివర్సిటీలు తీసుకువచ్చి వాళ్ళ నాన్న పేరు, వాళ్ళ తాత రాజారెడ్డి పేరు పెట్టుకుంటే మంచిదని హితవు పలికారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం అర్థరహితం : ప్రగడ నాగేశ్వరరావు

**యలమంచిలి:** ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం అర్థరహితమని నాగేశ్వరరావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, దాడి ముసలి అప్పారావు, మెరుగు బాబునాయుడు, ధర్మిరెడ్డి నాయుడుబాబు, మండలాధ్యక్షులు



జనపరెడ్డి నర్సింగరావు, దిన్ బాబు, కసిరెడ్డి అప్పలస్వామి నాయుడు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, పోనమల్ల కొండబాబు,ధర్మ రెడ్డి రఘు,పుర్రె శ్రీను, కొయ్య శ్రీనివాసరావు (సర్పంచ్), లాలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో చిక్కాల రామచంద్రరావు, వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో నిరసన



**కాకినాడ:** వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. జగన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే వర్సిటీకి ఎన్టీఆర్‌పేరు తొలగిచిందని మండిపడ్డారు. ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించే వరకు తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# నూజివీడులో ముద్దరబోయిన ఆధ్వర్యంలో నిరసన

● ఎన్టీఆర్ పేరు మార్చడం దుర్మార్గం

**నూజివీడు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నూజివీడు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**జగ్గయ్యపేట:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పునకు వ్యతిరేకంగా జగ్గయ్యపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు దుర్మార్గపు ఆలోచన చర్య అని, పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరు మార్పుపై గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన

● అధికారంలోకి వచ్చాన ఎన్టీఆర్ పేరు పెడతాం



**భీమడోలు:** ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్పును నిరసిస్తూ మండల కేంద్రమైన భీమడోలులో టీడీపీ పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం ఆందోళనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భీమడోలు పంచాయతీ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం టీడీపీ శ్రేణులతో కలిసి రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆంధ్రుల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, అలాంటి ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి తొలగిస్తూ వైఎస్సార్ పేరును పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగువారి ఆత్మ గౌరవ ప్రతీక ఎన్టీఆర్‌ను అవమాన పరచడమంటే తెలుగు జాతిని అవమానపరచడమేనని, తాము అధికారంలోకి రాగానే తిరిగి యూనివర్సిటికి ఎన్టీఆర్ పేరు పెడతామని గన్ని వీరాంజనేయులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కర్ణం పెద్దిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ దూసనపూడి పుల్లయ్య నాయుడు, ఎస్సి సెల్ అధ్యక్షులు పైడిమల యుగంధర్, భీమడోలు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయింపు



**నరసరావుపేట:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ నరసరావుపేటలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించిన అనంతరం రోడ్డుపై బైఠాయించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చటం దుర్మార్గపు ఆలోచన

● సత్తెనపల్లిలో నిరసన దీక్ష చేపట్టిన వై.వీ ఆంజనేయులు



**సత్తెనపల్లి :** హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వపు దుర్మార్గపు ఆలోచన అని తక్షణమే ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.వీ అంజనేయులు డిమాండ్ చేస్తూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం ఎన్టీఆర్ భవన్‌లో 24 గంటల నిరసన దీక్ష చేపట్టారు. 1986లో ఏర్పాటైన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీతో వైఎస్ఆర్‌కు ఏం సంబంధమని వై.వీ ఆంజనేయులు ప్రశ్నించారు. వైద్య విద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారని, ఆయన మరణానంతరం 1998లో తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ సంస్థకు ఎన్టీఆర్ పేరు పెట్టామని తెలిపారు. నీ తండ్రి వైఎస్ఆర్‌తో సహా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి ఇలాంటి ఆలోచన చేయలేదన్నారు. 36 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం అర్థరహితమన్నారు. ఎప్పుడో ఏర్పాటు చేసిన సంస్థలకు పేర్లు మార్చితే పేరు రాదని... కొత్తగా నిర్మించి పేర్లు పెట్టుకుంటే ఎవరికి అభ్యతరం ఉండదని హితవు పలికారు. తెలుగు దేశం పార్టీ దీన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుందని వై.వీ అన్నారు.. మూడున్నరేళ్లలో కొత్తగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేని ఈ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చుతోందని ఎద్దేవా చేశారు. పేర్లు మార్చటమే కాకుండా వర్సిటీకి చెందిన రూ.450 కోట్ల నిధులు కాజేసిన ఈ ప్రభుత్వం... ఏ హక్కుతో పేరు మార్చుతుందని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు .కనీసం స్నాతకోత్సవం నిర్వహణకు కూడా నిధులు లేకుండా చేసి వర్సిటీ పరువు తీసి ఇప్పుడు పేరు మార్చుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పిచ్చి ఆలోచనలు మానుకుని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును యథావిధిగా కొనసాగించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డికి పుట్టగతులుండవు : బడేటి చంటి



**ఏలూరు:** తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఎన్టీఆర్‌ను అవమానిస్తే పిచ్చి తుగ్లక్‌గా మారిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పుట్టగతులుండవని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగింపునకు నిరసనగా బడేటి చంటి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన చేపట్టారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తెలుగు ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతుంటే పిచ్చి తుగ్లక్ జగన్ మాత్రం బుద్ధిలేకుండా పనికిమాలిన చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిపాలన ఏవిధంగా సాగుతోందో ప్రజలు గమనిస్తున్నారని, ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ఎదురు చూస్తున్నారన్నారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్‌ను అవమానించాలని చూస్తే తెలుగు ప్రజల చేతుల్లో చావుదెబ్బ తినాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకుని తన నిర్ణయాన్ని మార్చుకుని ఎన్టీఆర్ పేరును కొనసాగించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని బడేటి చంటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలి ప్రసాద్, చోడే వెంకటరత్నం, తిలక్, బొరోతూ బాలాజీ, మకాల రమేష్, జ్యూట్ మిల్ శ్రీను, పైడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

- ఎన్టీఆర్ పేరు తొలగించి వైయస్సార్ పెట్టాలనుకోవడం సిగ్గుచేటు
- 400 కోట్లు యూనివర్సిటీ నిధులు పక్కదారి పట్టించిన జగన్‌రెడ్డి : జీవీ ఆంజనేయులు



**నరసరావుపేట:** హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నరసరావుపేట టిడిపి కార్యాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు గురువారం టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ హెల్త్ యూనివర్సిటీకి స్వర్గీయ ఎన్టీ రామారావు పేరు తొలగించి వైయస్సార్ పేరు పెట్టాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆంధ్రుల ఆరాధ్యదైవమైన స్వర్గీయ ఎన్టీఆర్ నాడు రాష్ట్ర పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్నారని తెలిపారు. ఆ తర్వాత వచ్చిన ఎందరో ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఆదర్శంగా అమలు చేశారన్నారు. అటువంటి మహానాయకుడు 1986 హెల్త్ యూనివర్సిటీని ప్రారంభించారని, 1996లో చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో కడపకి వైయస్సార్ జిల్లాగా, హార్టికల్చర్ యూనివర్సిటీకి వైయస్సార్ పేరు పెడితే టిడిపి పాలనలో ఆయన పేరు మార్చే అనైతిక నిర్ణయాలు తీసుకోలేదు అన్న విషయం జగన్ రెడ్డి తెలుసుకోవాలి అన్నారు. జగన్‌రెడ్డి తీసుకున్న తుగ్లగ్ నిర్ణయంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతిస్తున్నాయన్నారు. సామాజిక న్యాయం పాటించి పేదలను ఆదుకున్న మహా వ్యక్తి ఎన్టీఆర్ పేరును యూనివర్సిటీకి తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టాలనే నిర్ణయం దుర్మార్గమన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# జగన్‌రెడ్డి పైశాచికత్వం పరాకాష్టకు చేరింది : కాలవ



**రాయదుర్గం:** సీఎం జగన్‌రెడ్డి పైశాచికత్వం పరాకాష్టకు చేరిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించి వైఎస్సార్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం సాయంత్రం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక బళ్ళారి రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం నుండి వినాయక సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడానికి నిరసనగా వినాయక సర్కిల్ వద్ద సవరణ బిల్లు ప్రతులను తగులబెట్టారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు... పాతికేళ్ళ నుంచి విశ్వవ్యాప్తమైన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రతిష్టకు జగన్ కక్షపూరిత చర్యలు భంగం కలిగిస్తున్నాయన్నారు. లక్షలాదిమంది వైద్య నిపుణులను ప్రపంచానికి అందించిన హెల్త్ యూనివర్సిటీ భవిష్యత్తును దెబ్బతీసే జగన్ తుగ్లక్ నిర్ణయాలను అన్నివర్గాల వారు తీవ్రంగా తప్పుపడుతున్నారన్నారు. అసెంబ్లీలో పశుబలంతో జగన్ సాగిస్తున్న వికృత రాజకీయ క్రీడలో ప్రజాస్వామిక విలువలు మంటగలుస్తున్నాయని కాలవ ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్ పాలకులు కడపజిల్లా, హార్టికల్చర్ యూనివర్సిటీలకు పెట్టిన వైఎస్సార్ పేరును తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో విజయవాడలో నిరసన



**విజయవాడ:** టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో పడమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపును నిరసిస్తూ ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జగన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు మాట్లాడుతూ... ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మారుస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని టీఎన్‌టీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రాజకీయాలకతీతంగా తెలుగువాడి వాడిని, వేడిని, ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా నలు దిశలా వ్యాపింపజేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం కొత్తగా నిర్మించటం వాటికి వాళ్లకి నచ్చిన నాయకుల పేర్లు పెట్టుకోవడం ఇబ్బంది లేదు కానీ.. ఈ విధంగా చర్యలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. టీడీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ పేరు తొలగిస్తూ ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. ఎప్పుడూ ఎన్టీఆర్ జపం చేసే కొడాలి నాని, వంశీ, అవినాష్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరిప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్, రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి పాల మాధవ, టీఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయియాదవ్, పార్టీ నాయకులు పాలా కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్పు దుర్మార్గం

- పెదకాకానిలో టీడీపీ శ్రేణుల ఆందోళన



**పొన్నూరు:** వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న పేరును తొలగించి వైస్సార్ హెల్త్ యూనివర్సిటీ పేరుగా మార్చడాన్ని పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరు మార్పుపై ఎన్టీఆర్ అభిమానుల్లో ఆగ్రహజ్వాలలు


ఆత్మకూరులో


ఏలూరు, మల్కాపురంలో


ఇచ్ఛాపురంలో


అవనిగడ్డలో


గణపవరంలో


జంగారెడ్డిగూడెంలో


బద్వేలులో


గిద్దలూరులో


కాకినాడ రూరల్‌లో


చింతలపూడిలో



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో


కంచికచర్లలో


చిత్తూరులో


గుంటూరు తెలుగుయువత ఆధ్వర్యంలో


కారంపూడిలో

# జగన్‌రెడ్డి తుగ్లక్ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్త నిరసనలు


కర్నూలులో టీఎన్ఎస్ఎఫ్ నేతల నిరసన


నంద్యాలలో


పాణ్యంలో


కాశీబుగ్గలో


నందిగామలో


ప్రకాశం జిల్లా కంభంలో


కోవూరులో


నెల్లూరులో


పాతపట్నంలో


మాచర్లలో


పలాసలో


పిఠాపురంలో


మైదుకూరులో


పామర్రులో


ప్రొద్దుటూరులో

# తెలుగువారి ఆత్మగౌరవంపై జగన్‌రెడ్డి దాడి


పుంగనూరులో


ఉదయగిరిలో


వైజాగ్‌లో


రాయచోటిలో


వెలిగండ్లలో


నందికొట్కూరులో


సాలూరులో



విజయవాడలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో


విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో


సరవకోటలో


విజయవాడ తెలుగుమహిళల నిరసన


వెంకటగిరిలో


శ్రీకాకుళం జిల్లా గార మండలంలో


వైజాగ్ ఉత్తర నియోజకవర్గంలో


పిడుగురాళ్లలో


సిగ్గు లేకుండా అసెంబ్లీలో
అబద్ధాలు చెప్పిన జగన్ రెడ్డి
ఇవి టిడిపి హయాంలో వచ్చిన మెడికల్ కాలేజీలు...
నీలాగా పేపర్ మీద కాదు గ్రౌండ్‌లో ఉన్నాయి,
వెళ్లి చెక్ చేసుకో...
• మంగళగిరి ఎయిమ్స్
• అల్లూరి సీతారామ రాజు వైద్య కళాశాల
• ఏపీ సుబ్బా రెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల
• కాటూరి వైద్య కళాశాల
• కోనసీమ వైద్య కళాశాల
• జీఎస్ఎల్ వైద్య కళాశాల
• నారాయణ వైద్య కళాశాల
• పీఈఎస్ వైద్య కళాశాల
• అనంత పురం ప్రభుత్వ వైద్య కళాశాల
• మహారాజా వైద్య కళా శాల
• శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల
• ఎన్ఆర్ఐ వైద్య కళాశాల
NRI Academy of Sciences
MEDICAL COLLEGE